Lanka Dahanam.

(With Songs)



R. SANJEEVIROW & SON

Book Sellers, & Stationers.

VIZIANAGRAM.

సంగీత సావిత్రి.

గ్రంథకర్త:- మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రిగారు

చక్కని శైలిగలిగి, మధురములగు పద్యములుగల రసవంతమగు నాటకము. కడుచక్కని ప్లాటు పాత్రపోషణ కడుంగడు నద్భుతము ఇదివరకు వెలువడినవానికన్న చాలాప్రశస్త్యముగనున్నది. స్టేజికనుకూలము సాంగ్సుగలవు,

వెల రూ 0-12 0లు

సంగీత ప్రహ్లాద.

గ్రంథకర్త:- మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రిగారు.

చారిత్ర నాటకము భక్తిరసప్రధానము ఏపద్యమును చదివినను మనస్సు తన్మయత్వముగాంచును. ప్రహ్లాదునిభక్తి, పారవశ్యత, హిరణ్యకశిపుని భగవద్ద్వేషణ గాంచితీరవలెను. నూతనపక్కిని వ్రాయబడినది. ప్రదర్శనానుకూలముగనున్నది. పాటలుకలవు.

వెల రూ 0-12-0లు

సంగీత శ్రీకృష్ణలీలలు.

గ్రంథకర్త:- మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రిగారు.


మంచిమట్టులుగల పాటలుగలవు.

శ్రీకృష్ణపరమాత్ముని జననమాహాత్మ్యము బాల్యక్రీడావినోదములు కంసవధ కడునేర్పుతో వర్ణింపబడినవి. బాల్యక్రీడలు చదువునపుడుగలుగునవ్వు; కంసవధాసమయమున దోచుభీతి, శ్రీకృష్ణుని నిజస్వరూపసందర్శనంబునగలుగు యాహ్లాదమునకు మేరయే లేదు. ప్రతివారును చదివి యానందింపదగినది.

రూ 0-12-0లు

శ్రీ

లంకాదహనము



డ్రామా.

[పాటలుగలది.]

గ్రంధకర్త.

ముంగిపూడి సూర్యనారాయణ శాస్త్రి



విజయనగరము

ఆర్. సంజీవిరావు అండ్ సన్ వారిచే

ప్రకటితము



వెల రు 0-10-0

వి జ య న గ ర ము
శ్రీరామానుజ విలాస ముద్రాక్షరశాలలో ముద్రితము.
1926

ఈ నాటకమున వచ్చు పాత్రలు:

పురుషులు.

రాముడు
లక్ష్మణుడు
సుగ్రీవుడు
అంగదుడు
హనుమంతుడు
సంపాతి
ప్రహస్తుడు
అతికాయుడు
ఇంద్రజిత్తు
రావణుడు

స్త్రీలు.

తార
స్వయంప్రభ
లంకిణి
త్రిజట

సందర్భానుసారముగా వానరులును, రాక్షసాంగనలును వత్తురు.—

శ్రీరామ చంద్రాయనమః



లంకాదహనము.

ప్రథమాంకము, ప్రథమరంగము, పర్వతసానువు.

(ప్రవేశము రాముఁడు నిట్టూర్పులుపుచ్చుచు)

(లక్ష్మణుఁడు ప్రక్కనునిలిచి)

1 అనుబంధము.

రాము.— తమ్ముఁడా! ప్రఫుల్ల బాణాసవ చిత్రితంబులును మధురమధువ్రతనికూజితంబులును, నగువనంబులందు పంచశరుఁడు మండలీకృత కోదండుఁడై వియోగులనేచుటకు విహరించుచున్నవాఁడు! మేఘంబులు నభంబునుపరిత్యజించి తమకిమ్మగు నెలవులడాఁగియున్నవి. బాగుగాపుష్పించిన వృక్షములు గిరి సానువులయందు సొంపునింపుచున్నవి. నదీపులినంబులు హంససారసచక్రవాకాది జలవిహంగనిచయసమాకీర్ణంబులై శోభించుచున్నయవి. ప్రసన్న సలిలపూరితంబులగు జలాశయంబులు క్రౌంచనినాదితంబులై, చక్రవాకోపశోభితంబులై, మిక్కిలిప్రకాశించుచున్నవి. చూచితివే? అల్లదె! యాపులినతలంబున నావిహంగదంపతులెట్లన్యోన్యప్రేమ నలరారుచున్నవో! అక్కటక్కటా! నేనెంతనిర్భాగ్యుడను. నాజానకి-నాప్రేమము-నా యానందము! హా! నన్నుఁబాసెనే. సుభాగము- దుర్భరము!

చ॥ ఘనగుణశీల ప్రాణముల కంటెగరీయసియైనధారుణీ
తనయను బాసి శోకమునఁ దద్దయు మ్రాన్పడియున్న నాకు ని
వ్వనమున దుఃఖహేతువగు వార్షిక మాస చతుష్టయంబు నె
మ్మనమునఁ దోఁచె నేటికిటు మానక వర్షశతోపమానమై॥

2 అనుబంధము.

లక్ష్మ— అన్నా! ధీరచిత్తులరగు మీరు కార్యసాధనమార్గావలోకనాయత్తచిత్తులుగాఁగ పరితపించుట న్యాయమే? ఎల్లవేళలయందును చిత్తసమాధానంబు శ్రేయస్కరంబు. కామువశంగతత్వమున, ఆత్మపౌరుష పరాభవంబున, ఉత్సాహనివర్తనంబున చిత్తంబు చుత్తలంబు నెందు. కార్యోద్యోగంబును, మనోవికాసంబును, ధైర్యోపాయంబులు సిద్ధంబగు.

రాము— తమ్ముఁడా! నీవనినట్లు సీతాప్రాప్తిరూపకార్యఫలంబవశ్యంబు చింతనీయంబు. ఉత్సాహాదులచే నదిసిద్ధంబు.

లక్ష్మ— రామభద్రా! ఇయ్యది సుగ్రీవసహాయ్యంబున సఫలంబగు.

రాము— ఆ! సుగ్రీవసాధితంబా! ఏడీసుగ్రీవుఁడు? అయ్యయ్యో! భార్యావియోగ దవానలకీలికాజ్వాలికల నాహృదయవృక్షము దహింపబడుచున్నది. ఔరా! సుగ్రీవా! భార్యాసమావేశ వశాంకురితహృదయబీజుఁడవగు నీవు, నీకెంతకండ కావరముకలిగినది. రామునవమానింప తలఁచితివా! మిత్రద్రోహీ! కృతఘ్నా!

తే॥ గీ॥ ఏనుజానకి నెడఁబాసి యీనగేంద్ర।
కూటతటమున శోకార్తి గుందుచుండ।
నింటభార్యనుగూడి సేవించువేడ్క।
మదనిరతుఁగన కుంటివే మర్కటుండ॥

లక్ష్మ— సఖా! తనమర్కటబుద్ధిని మనయెడనే ఉపయోగించెఁగా! ఇంతలో నెంతకన్నులు నెత్తికివచ్చెనది? తలంపఁడో తనపూర్వస్థితిని? పర్వతశిఖరనివాసమును?

సీ॥ భ్రాతచే మర్కటరాజ్యంబు గోల్పడి
ధిక్కరి దైన్యంబు నెక్కొనంగ
పురము వెల్వడి భీతిఁబఱచి యొంటిగ నలు

దిక్కులు వెసమ్మ తిరిగితిరిగి।
ననుశరణంబు వేడిన వచ్చి పిరాజ్య
మిచ్చినఁగైకొని యింపుమెఱయ
జలధరకాలంబు చనినపిమ్మట సీత
వెదుక మీకడకు వచ్చెదనటంచు

తే॥ సత్యమునుగఁబల్కి పోయి భాస్కరసుతుండు
మత్తుఁడై గ్రామ్యసుఖముల మరగి కృతము
మరచి కడు బుద్ధిహీనుఁడై తిరిగిరాక
మనకునపరాధ మొనరించె మాన్యచరిత!

రాము— తమ్ముఁడా! నీవుసత్వరంబునఁగిష్కింధకుంబోయిభార్యావియోగ పాశబంధనమునఁజిక్కి, రాజ్యమదాంధుఁడై బాలిశుఁడగు సుగ్రీవునితో నాచందము నెఱింగింపుము. కార్యసాధనమొనర్పు మనుము. ఆలసింపవలదనుము.

లక్ష్మ— ఆ— ఆ— మర్కటాధిపుఁడగు సుగ్రీవుఁడా! మీ మాటాలింపవలెనా? ఎంతఘోర మెంతఘోరము!

గీ॥ అధిపసము దీర్ఘవేగమై నట్టికోప
మునుభరింపంగఁజాల! దుర్బుద్ధియైన
రవికుమారునిఁ బంపెద నా [illegible]
వినయమీ వాలిసుతుఁడెకా వింపుఁగాక॥

ఉగ్రకోపమున నెంతయుపరితప్తుఁడనగుచున్నవిడుము నామహిమచూపించెదను.

రాము— సౌమిత్రీ! ఇప్పుడే నీవేగి యిట్లనుము.

సీ॥ మిత్రుఁడొనర్చిన మేలును మఱచుట
నరకకారణమౌట నరయుమనుము
సర్వపాపములలో నమయంబు దప్పుట
అధికతరంబౌట నరయుమనుము

భార్యావియోగాగ్నిఁ బడితపించెదు నాటి
తనదు స్థితిగతులనెల్లఁ దలఁపుమనుము
ఆలమ్మునకు శ్రేష్ఠమైనట్టి యీశరత్
కాలమ్మువచ్చుటఁ గాంచుమనుము
తే॥ మదము విడనాడి వేగమె మమ్ముఁజేరి
కార్యసాధన మార్గంబుఁ గాంచుమనుము
మర్కటగుణంబు లిఁక మీఁద మానుమనుము
వెడలి యవియన్నియును దెల్పి వేగరమ్ము

మఱియుఁ కృతఘ్నుండును మృతుండైన తదీయకళేబరమాంసంబులు నకాదు లైనభక్షింప వదియునుంగాక నాచేవికృష్టంబైనకాంచనపృష్ఠకార్ముక స్వరూపంబు చూడను, వజ్రనిర్ఘోషంబువంబోలె భీషణంబైనతదీయ జ్యాతలనిర్ఘోషంబు క్రమ్మఱ వినంగోరి తివని యూహించెదను. అట్లు కాదేని యాదియపరాక్రమం బెఱింగియును, మత్సహాయంబునకృతార్థుండ వయ్యును, ప్రియావియోగసంజనిత శోకపారవశ్యంబున నంబరిభ్రమించు చున్న వానిగా నన్నెఱింగియును, నాకుంగల కార్యంబంతయు వినియు ను, వర్షఋతువుచనునంతకుఁ బలోపేతుండనై సీతాన్వేషణ తత్పర త్వంబున మిమ్ముంగలయ వచ్చెదనని సమయంబు సేసియు, నివియు న్నియుమఱచి దీనుండనగు నాయందనుగ్రహంబు సేయక మదిరాపా నమత్తుండవై, కామినీసాంగత్యంబున దగిలి నన్నుసరకు సేయవా? న న్నెమిగాఁ దలంచితివి?

చ॥ అనుపమసత్త్వశాలి ప్లవగాధిపు జీవముగోన్నఁ సాయకం
బునకళితత్వమించు కయుఁబోవదు; చేతులలావు దప్పలే
దనిశము విక్రమంబునకు హానిజనింపదెఱింగి యింకనై
ననుమదభీప్సితంబును ఘనంబుగఁదీర్పుము నీతిచొప్పడన్॥

తమ్ముఁడా! నాచేనముదీరితంబైన కార్యప్రకారంబంతయు విస్పష్టంబు గావింటివికదా! యింక హితంబెయ్యదియో దానిని సుగ్రీవునకుంజె

ప్పి శీఘ్రించుగాఁ జనుదెమ్ము.

లక్ష్మ— అన్నా! ఏటికిన్ని మాటలు! వానికి ఈకుంజరు ప్రాప్తి కావలయునా?

గీ॥ ఉగ్రతేజ భవన్మహానుగ్రహమున
నెగడిన విభుత్వమిపుడునీ నిగ్రహమునఁ
బొలియుటన నెంతపనినాకు సెలవొసఁగు
మిపుడెకడ తేర్చి వచ్చెదఁ దపనసుతు ని॥

రాము— తమ్ముఁడా! మోహావేశంబున నేనన్న మాటలను సరకుఁగొని సూర్యనందనుపై గినియకుము. వానియెడ సౌహార్దగౌరవంబు చూపుము. పోయిరమ్ము.

లక్ష్మ— భాగ్యము.

(నిష్క్రమించును)

తెరదిగును.

రంగము.

(సుగ్రీవుని యాలోచనాగారము.)

(ప్రవేశము: సుగ్రీవుఁడు, అంగదుఁడు, హనుమంతుఁడు.)

అంగ—

ఉ॥ సచ్ఛరితుండు రామనృపచంద్రుఁడు పంపగ లక్ష్మణుండుతా
వచ్చిమహోగ్రకోపమొదవం దలవాకిట నిల్చియున్నవా
డచ్చతురుండు లోకమున సన్నిటిగాల్చఁగఁజాలువాఁడు ని
విచ్చటగామినీసుఖ సమృద్ధి వహించుచు నుండఁజెల్లునే?

సుగ్రీ— ఏమేమి? యేమనుచున్నావు.

అంగ— తండ్రీ! అతులితబాహువిక్రమశౌర్యధురీణులును, మిత్రులును, మహాత్ములును, సత్యసంధులును, ప్రసన్నయశోధనులు

నుఅన్నదమ్ములగు నను రామలక్ష్మణులు పర్వతగుహాంతరమునుండి వార్షికమాసచతుష్టయమును గుహపనుండుట నీవెరింగినదేకదా! సకలజన మనోరంజనముగ శరదృతువరుదెంచినది. గగనము మనోహరంబై గనుపట్టుచున్నది. నిర్మలాకాశము కన్నులకు పండువు సేయుచున్నది. బలవంతులగు రాజులు శత్రువులపై దాడివెడలుచున్నారు. నీపురాముని కిడ కేగుదునన్న సమయమాసన్నమయినది. నీవాఁడింకను వెడలుటలేదు. అందులకై రాముఁడు ఆగ్రహించి లక్ష్మణునిటకంపె. సౌమిత్రి సకలలోకభీకరుఁడై, అగ్రహోదగ్రుఁడై, ఏతెంచి పురద్వారంబుననున్నవాఁడు. ఇటులుపేక్షించుట నీకుఁదగదు. త్వరపడుము. ఆనాఁడొసఁగిన మహోపకారము నీయెడఁబొందలం ఘుసము.

శా॥ నీకై కాదెయ సాధ్వి కరిమయుతున్మైరూపమానాఁగు నా
పాకారాతి కుమారు నొక్కఁడిల సద్బాణంబునంగూల్చి నీ
లోకాంతియుఁ బొడగనుకార్యము సమర్థత్వంబునం దీర్చెనీ
గా కిట్టించిన పేక్షిపంబు యశముల్ బ్రాణంబులుండకున్నె॥

మతిక్రియుష్మైనను రామకృతిసతితో నన్నవాక్యమును చెల్లించుము. కృతకృత్యుండవ్వు సత్యవాతుండవును అగుము. సౌమిత్రినేఁడు దుర్వారుఁడై, దుర్నిరీక్ష్యుఁడై, ప్రచండమార్తాండమండలవదనుండై, విస్ఫులింగజ్వాలల వెడలగ్రక్కు నేత్రంబులతోఁ, బెనుబు నాసికయుతుండై, పండ్లుగీటుకొనుచు, మాటిమాటికి భూజాస్ఫాలనమొనర్చుచు, మనపురద్వారమున నిలిచియున్నాఁడు. తండ్రీ! నీ చేతనికపడకేగి వినయముగ నారాధించి కోపము నుపశమించిరమ్ము. నమ్మ పాలింపుము. నీవంటి బుద్ధిమంతులకు కృతఘ్నత తగనిది. ముమ్మాటికిని తగనికార్యము. అతనియాకారదర్శన మాత్రమున నాత్మ బెగడువారి విగతధైర్యుండనై పరుగుపరుగున మీకడకరుదెంచితిని.

సుగ్రీ—అక్కటా ఏమీ! ఏమిది—రామానుజుఁడు లక్ష్మ

కొండా! అగ్రహారాదగ్గ్రిశవచ్చియున్నాడా! మనపురపరిసర మునకా!

తే॥ రఘుకులాగ్రణికే నపరాధమించుకైన
గావింప బరుసంబులాడి మొరుగ
నూరకేలకొ నామీఁది గౌరవంబు
వీడి సౌమిత్రి కలుషించి వాఁడు నేఁడు

ఊరుజవిస్తృత రక్షాత్రివ్యాఘ్రాంబునేయు శత్రువుని చేతలేనికోపం బుకైన్వ [illegible] నామీఁద నారఘురాముఁడిపుడేనా! లేనిదోరా మడెలసోవిముక! తొలినాఁపైగల సౌహృదము మానికలుషించుట కేమికారణము. అక్కటా! ఇఁక నాదౌర్భాగ్యముతో దోఁ అగ్నిసాక్షిగ, తల్లిసాక్షిగ, భూతిసాక్షిగ నొనర్చిన మిత్రత్వమున కేలభం గముకల్గెనో నాకనే నవగాధిరా! కానే! లేమన్న శ్రీరా మునకేల యాగ్రహము పొడమునటెన! నన్ను కడుంగ డు ప్రేమించి రాజ్యంబునిచ్చి రక్షించిన రాముఁడుఁడు ను చూడనాకు భీతిపొడము చున్నది. కరుణాసముద్రుఁడయుం డగురాముఁడునాపైఁ గలుషంబూనునే! భక్తవత్సలుండగు రా ముఁడు నాతోఁటి నసూయనుకలిగ్యునోనునే! ఆశ్రితజనపరిపాలకుం డగు శ్రీరాముఁడు నాయందుఁ అసూయ సెందునే! ఆర్తత్రాణపరా యణుండగు శ్రీరాముఁడు నాపైనిగ్రహించునే! దుష్టశిక్షణ శిష్టరక్ష ణదక్షుండగు శ్రీరాముఁడు నాపైకినుక వహించునే? నన్నుజాల-నన్ను జాల-నన్నుజాలి-నన్నుగన్న [illegible] కేమనవలయును. దుష్టుఁడయ్యుఁ తెలిసికొన్నవాఁడు, దుఃఖమునొందుట, దుస్తరుఁడట, దుర్గముం డట, [illegible] అట్టివెట్టనుచేరింపనుటకు నేనుశక్తుఁడనే! రఘుని తళుకుబెరుకు మొర మునుటారిచే తబాలునసీతల సుగ్రీవుగోపిపులటుల తెగనేసిన చేయువలసినకార్యము ఏమున్నది. ఆగ్రహోయత్తచిత్తుఁడగు లోచనయుండఁడుగదా? వెనుకముందరయు జ్ఞానము శూన్యమేగ దా. ఇఁకనేమార్గము ననుసరింపవలయు(యోచించును)

అంగ—

సీ॥ రవికుమార నరేశ్వర కృతోపకారంబు
మానసంబున నీవు మఱవకునికి
సర్వార్థంబుల చర్చింప గను చిత్తమ్ము
గాదు ధీగుడా రామవిభుడు
కాంతావియోగ శోక పరీతచిత్తుడై
నీయట్లు తాలిమి నిలుపలేక
సమయకాలము గడచిననంతకీవు
రాకున్న మత్తుడైవని యెన్నెరింగె

గీ॥ ప్రణయకోపంబునను మీ తెరంగెరింగి
రమ్మనుచుబంప నుగ్రుడై లక్ష్మణుండు
వాడిదీపించు జనుదెంచి నాడు నేడు
తెలియనీయక యుండు సందియము లేదు

మహాశూరుండగు రఘురాముడు అవిక్రమవిక్రమక్రమంబున వాలి నిగ్రహించిన తెరంగెఱంగవోయి! వానలు వెలిసినపిమ్మట వానరసేనాసమేతుడవై వసుధాతనూజను వెదకుటకు మొదలిడుమనిరఘురామునితో పల్కినమాటనుజ్ఞప్తికి దెచ్చుకొనుము. శరత్కాలము వచ్చినది. [illegible]గక కామినీసుఖతత్పరత నీవునికి ప్రణయతరకోపమున రాముపంపు లక్ష్మణుడు [illegible]గ్రహంబున వచ్చియున్నాడు. విగతసామ్రాజ్యుడును, ఉపకృతశీలుడును, మానధనుడును, మిత్రవత్సలుండును, ఆశ్రితజనవత్సలుడును [illegible] శ్రీరామచంద్రునకు రయమునహితంబాచరించు [illegible] ఉపకారిణియైన లక్ష్మణుని కృపనుపొందుటకై [illegible] సౌఖ్యప్రదమగు మార్గము[illegible]. సకలామరపూజ్యసుహృత్యకథరితంబయిన [illegible]సత్మను[illegible] రాముడు సుగుణసంపన్నుడగు రాముడు [illegible] సంపన్నుడగు రాముడు- దిగంతములో వ్యాప్తించిన [illegible]- మేరువునైన గెలువజాలిన రాముడు- అప్రతిమానప[illegible] రాముడుని సైనాగ్రహించి, ఆనందదాయకమగు ము

కాంభోజము నిన్నచూచినతోడనే పట్టపగలింటి ప్రచండ భానుని చందంబున మండిపడుచు పిడుగులకంటె భీకరమై కర్ణకఠోరముగ బల్కుచునుండ నీవాతని మ్రోలనిల్వగలవా! ఆవార్తవిని భరింపగలవా? ఆలసించితివా అదితప్పదు. అతిశీఘ్రముగనేగి లక్ష్మణుని ప్రార్థింపుము. అనునయింపుము. ఆరాధింపుము. మరిశరణు వేడుకొనుము. ఇంతకంటె వేరుమార్గమేదియును నీకు శుభప్రదమగునదిలేదు. ఇదినావిధియగుటచే యింతవరకు దెలిపితిని.

సుగ్రీ— మతిమంతా! హనుమంతా! లక్ష్మణాగమనవచనము నా శ్రవణపుటభేదన మొనర్చుచున్నది. వేధించుచున్నది. బాధించుచున్నది. కార్యాలోచనమునకు బుద్ధిచాలకున్నది. లక్ష్మణుని మ్రోలకు నేనేగజాల. ఇట్టిప్రచండకోపసమయమున లక్ష్మణుని మ్రోలకు జనువారెవ్వరో తెలియరాకున్నయది.

హను— వానరేంద్రా! రాఘవులెట్టిసమయములందును స్త్రీలపైనాగ్రహింపరు. గాన రామానుజునికడకు తారాదేవింబంపుట యుత్తమము. ఆమెయు రాచకార్యాచరణనిపుణ. స్వభావధీరగాన నట్లొనర్చుట మనకెల్లరకు శుభప్రదము.

సుగ్రీ— నీవే ధీమంతుడవు. నీయూహ శ్లాఘాపాత్రమైనది. అవశ్యాచరణీయమైనది. ఆనందప్రదమైనది. ఇప్పుడే అంతఃపురంబునకేగి లక్ష్మణుని కోపంబుపశమించుటకు అయ్యమ్మంబంపెద.

హను— మహాభాగ్యము.

సుగ్రీ— (నిష్క్రమించును.)

(తెరదిగును.)



రంగము

పురబాహ్యప్రదేశము.

(ప్రవేశము- లక్ష్మణుడు, తారయు)

తార—

మ॥ కృపఁబోఁబెట్టి దురంతకోపమున సర్వేదించె దిక్ప్రేలకో
నృపవంశోత్తమ యెవ్వఁడీకవులలో నీయాజ్ఞకర్త గాక దు
ష్ప్రపలుండై చరియించె నెవ్వఁడిట సుష్కర్మాజకాంతా భా
గపదవ్యాప్తిని నిర్విశంకత జొరంగాంక్షించె దుర్బుద్ధియై.

లక్ష్మ—అతివ! నీభర్త ధర్మదూరుఁడై, కామపరీతచిత్తుఁడై, మమ్ములను మరచిన చందము నెఱుంగవా? శోకపీడితచిత్తులమగు మమ్మొంచలంపఁడు.

ఏ అనుబంధము

గీ. మాసములు నాల్గుచనిన పిమ్మట మహీజ
వెదకఁబంపెదనని సత్యమొనవ బలికి
పానసేవామదంబున మేనుమరచి
తరియరుగునంతకును దాని దలపడయ్యె.

అతివా! ఉపకృతివిషయమునందు నీతిఁబట్టి ప్రత్యుపకృతిసేయనివాని నిమిత్తనాశనమునందు. ధర్మార్థకామంబులకు లోపంబుగలుగును. నీనాథుండగు సుగ్రీవుండు వివేకహీనుండయ్యె. ఇంక నేమనినను గార్యంబులేదు. కావున ధర్మార్థకామవిలోపహేతుభూత మిత్రపరిత్యాగలక్షణకార్యంబిప్పుడు ప్రస్తుతంబగుచుండ నుత్తరకార్యంబెయ్యది మాచే నాచరింపదగినది. కార్యతత్త్వజ్ఞవుకదా! నీ నేపేర్కొనుము.

తార—

గీ॥ ఇనకులోత్తమ నేను నీవిట్టికోప
వశముఁనొందుటఁ దలతు దుర్వారకామ
తంత్రములయందు నీబుద్ధి తగులువడదు
తగిలియున్నఁ బాత్రపతునిబు దెగడఁదగుదు.

మహాత్మా! హరివీరబంధుఁ డగు రాముని యమోఘరోషంబును, ఉద్యోగకార్యమునకు గాలవిలంబనమగుటయు, సుగ్రీవునకు మీరు చేసిన యుపకారంబును సుగ్రీవుని వైభవంబు మీయాధీనంబగుటయును, సుగ్రీవునకు సీతాన్వేషణాదికార్యంబులు కర్తవ్యంబగుటయు. కామవశంబుచేత సుగ్రీవుఁ డిప్పుడనవహితంబవబద్ధుండై యుండుటచే నెఱుంగఁడును. కామాతురులైన మనుజులు దేశకాలధర్మార్థపరిమాణంబు లెఱుంగక వ్యామోహితులై వర్తింతురు.

లక్ష్మ — ఏమేమి? సుగ్రీవుఁడు కామమోహితుఁడై యుండుట చే మమ్ములను మరచెనని చున్నావా? ఈయుదంతము మే మెఱుంగనిది కాదు. కామపరీతచిత్తుఁడు క్షమించుటకర్హుఁడుకాఁడు. అవశ్యంబు శిక్షింపవలసినదే!

తార — మహాత్మా! రామానుజా!

చ॥ పనివడి పానయోగమున భానుసుతుండు నివృతలజ్జుఁడై
యనిశము మమ్ముఁగూడి పొలుపారఁగ మన్మథకేళిఁ దేలుచున్
దనియక మత్తుఁడై యునికి తప్పు సహింపఁగఁ బోలు భ్రాంతిపై
గనలఁగ జెల్లునే విభునికార్యము దీర్పఁగ రాఁగలండిఁకన్.

మహాత్మా! జితేంద్రియులును, తపస్సంపన్నులును, నగు మహానుభావులే ధైర్యము గోలుపోయి మతిచెడి కామినీసుఖసమన్వితులై యుండలేదా? అట్టిచో నతిచంచలస్వభావుఁడును, వనచరుఁడును నగు భానునందనుఁడు ధైర్యరహితుఁడై, పుష్పబాణుని ధాటికోడియుండు టేటి వింత?

లక్ష్మ — మగువా! తనకుపకారమొనర్చినవాని కుపకారము నొనర్చెదనని ప్రతినఁబూని, పిదప కృతఘ్నుఁడై చరించిన చపలాత్మునికంటె దారుణపాతకుఁడింకొకఁ డీజగతిఁ గలఁడా!

గీ॥ మొదలఁదాను గృతార్థుఁడై పిదప సఖుల
కవని నెవ్వఁడు ప్రతికార మాచరింప

డాకృతఘ్నుడు సర్వభూతావలులకు
నిక్కముగ వధ్యుడనిరి వినీతివిదులు.

తార—కుమారా! భానుసుతుడు రామునకు విధేయుడై కార్యమును దీర్చుటకు బ్రయత్నము సలుపుచున్నాడు. అఖిలదిక్కులను దిరుగు సంచారచతురులును, దుర్వారసత్త్వసంపన్నులును, కామరూపులును, కోట్యర్బుద సంఖ్యాకులగు వానరసైన్యనాయకులకు వార్తలనంపె. వారు నేట రేపట వచ్చెదరు. వారిందోడ్కొని శ్రీరామపాదారవింద సందర్శనమున కరుదెంచును. మీరు వేగిరపడకుడు. నన్ను మన్నింపుడు. తపననందనుని దయగనుడు. మీచేనాటబడిన మొలకలను మీరే ఛేదింతురా? మీరిడిన సంపదను మీరే గైకొందురా! మీరు పెంచినవానిని మీరే సంహరింతురా? మీరే యాగ్రహమునొందిన రక్షించువారెవరు? రామానుజా! నన్ను రక్షింపుము. నీవు పరిజనాభ్యంతరమందిరప్రదేశంబనుచితంబని యిచ్చటనే యుండుటంజేసి నీచే సదాచారంబు రక్షితంబయ్యె. మిత్రభవనంబునందు మిత్రదారావలోకనంబు సేయుట సత్పురుషులకు ధర్మలోపంబుగాదు గావున నీవు మామందిరమునకు విచ్చేయవలయును. రామాజ్ఞ శిరమునధరించి కార్యమాచరింతము.

లక్ష్మ—బోటీ! నీవు కార్యసాధనమున కడుంగడు నేర్పుగలదానవు. నీవాక్యములచే పరితుష్టమానసుండనైతిని. ఆసుగ్రీవు నింగలసి సంభాషించి పోయెదన. గాన రమ్ము పోవుదము.

(తారాలక్ష్మణులు నిష్క్రమింతురు.)

తెరదిగును.

రంగము

సుగ్రీవుని నగరు.

(ప్రవేశం-సుగ్రీవ లక్ష్మణ తారారాదులు.)

లక్ష్మ—నీవింత యోచింపకుంటివేమి? తరతమభావమును గుర్తింపవేమి? (4 అనుబంధము.)

క॥ జనపతి కరుణనకాదె
అనుపమసంపదలు గలిగెనటు గాకున్నన్
మును పటివలె గిరికంధర
ఘనదుర్గములందు జాల గాసింబడవె?

ఔరా! కృతఘ్నా! మిత్రద్రోహి! ఇంతకపటివని నిన్నెరింగినచో రాముడు నీతో సంభాషించుటకియ్యకొనునా? ఇంతలోనె మమ్ము మరచితివిగా? అగునగును. కామాంధునకు కన్నులుగానవచ్చునా? కామాంధుడవై రక్షించినవాని భక్షింపనెంచితివా? యేమాగర్వము? మత్ ప్రతాపధీమతుల నెరుంగవు! ఇదియా- ఛీ-ఉండనిల్లులేక కొండగృహాలలో కాపురముండి ఆయుధపాణి యెవ్వడేని ఆమార్గమున వెడలుచు కన్నులబడిన ఒడలు గడగడవణకుచు మూలమూలలుదాగునాటిచందమును అప్పుడేమరచితివిగా? నీఅన్నను వధించిన శ్రీరాముడొక్కడున్నవాడని యెఱుంగుము.

గీ॥ అతిబలుండైన వాసవసుతుని రొమ్ము
వ్రక్కలించిన విశిఖంబు మొక్కవోయె
ననితలంచితొ? యవ్వాడి మినిగడంగి
నేడు నినుద్రుంపగాజాలు నీచచరిత.

రామబాణాభిగతుడైన పురంధరాత్మజుడు పోయినపథంబునందు చితముగాదు. నీకును తత్ వ్యతిక్రమంబుకలుగదు.

తార——మహాత్మా! సుమిత్రానందనా!

సుగ్రీవుడు కృతఘ్నుడుకాడు. శఠుండుకాడు. దుశ్చరితుడుకాడు. మిత్రద్రోహికాడు. గాన కరుణించుము. శ్రీరామచంద్రుని సత్కృపచే ప్లవగరాజ్యాధిపత్యమునొంది పెద్దకాలంబునకుం బ్రాప్తించిన రాజ్యలోలుడై ఆనందపారవశ్యంబున మేనుమరచి రామకార్యమునుగురుతింపకున్నాడు. మహాత్మా! కామునీగాఢాలింగనసౌఖ్యపారవశ్యత నెట్టిమహాత్ములును విగతవిజ్ఞానులగుదురు.

నృపకుమార! నీయట్టిభవ్యమతులు నిశ్చితార్థమ్ము నెరుంగక కృత్య

నీపై సకారణముగ కోపించుచుంటివి! మహానుభావా! ఇనతనూజునిపైగల రోషమును జాలియుము. ప్రసాదము వెలయింపుము.

సుగ్రీ—మహాత్మా! రామానుజ! పూజ్యుడవగు నీవిట్లు నాపై కోపించతగునా? శ్రీరామచంద్రుని కార్యార్థమయి వివిధధాన్యవస్తువులను, ప్లవంగరాజ్యమును, రుమను, తారనుగూడ పరిత్యజింతును. ఇదినిశ్చయము. నాయపరాధము సైరింపుడు.

లక్ష్మ—నీసహాయమున సీతాపహరణమొనర్చిన పాపాత్ముని భండనంబున గండడంచి జయముసేకూరనెంచియున్నవాడను. నీవో యిట్లొనర్చితివి.

సుగ్రీ—ఆర్యా! పలుదేశములనుండి పరాక్రమశాలులగు వానరవీరులువచ్చెదరు. వారివలన శ్రీరామకార్యముసానుకూలమగును. ఏను ప్రణయవిశ్వాసమువలన నొక్కింత యపరాధముగావించిన అదియంతయు రఘువల్లభుండును సహింపనర్హుండగును.

లక్ష్మ—సూర్యనందనా! రఘుపుంగవునకు నీసహాయము పెద్దకాలము నకు దైవఘటితంబై చేకూరినది. శీఘ్రంబున నింక నాతోడంజనుదెంచి, భార్యాహరణవియోగకృశీభూతుండైన రామునిప్రణయసల్లాపంబుసంజేర్చుము. రామభద్రుని కోపతాపముగని భరింపజాలక, బహువిధోక్తులాడితిని. పన్నమున్నింపుము.

సుగ్రీ—పూజ్యులు మీరట్లు పలుకరాదు! వానరవీరులెల్లరును నేటరేపటరాగలరు.

లక్ష్మ—శ్రీరామసందర్శనమునకై నీవు నాతోడరమ్ము


సుగ్రీ—మహాభాగ్యము. (తారనుజూచి) దేవీ! నేను శ్రీరామభద్రుని దర్శించివచ్చెదను.

తార—శుభంబమరుగాక!

సుగ్రీ—పూజ్యుడా! పోవుదమురమ్ము.

(ఇరువురును నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.



ద్వితీయాంకము.

ప్రథమరంగము.-ఋశ్యమూకశిఖరిసానువు.

(ప్రవేశము-రాముఁడు, లక్ష్మణుఁడు, సచివసమేతుఁడగు)

సుగ్రీవుఁడు.—

౫ అనుబంధము.

రామ.—ఓయీ! రవితనూజా!

గీ॥ పుడమినర్వాఁడు ధర్మార్థముల తెఱంగు
విడిచి కామంబు సేవించు నతఁడు
దీర్ఘవృక్షాగ్రమందు నిద్రించి పుడమి
బడియెడునరాధముని యట్ల చెడు గపీంద్ర.

ధర్మార్థకామములను విభజించి నిర్మలమనస్సుచే వానిని సేవించువాఁడే రాజనంబరఁగును. శత్రువులను శిక్షించుటయు మిత్రులను రక్షించుటయు రాజులకుముఖ్యధర్మము.

సుగ్రీ.—శ్రీరామభద్రా! మీకృపచే గతరాజ్యప్రాప్తుఁడనై శాశ్వతసౌఖ్యంబులొందగంటిని. లేకున్న నింక నీదారుణాటవుల దిర్గుచు కందమూలముల నాహారించుచు గిరిగుహాలయములందును కాలంబుగడుపవలసిన గదా! మహాత్మా! సహస్రంబులు మిత్రునియెడ నపరాధమొనర్చినంతటి కృతఘ్నుఁడనే నేను! ఇదిగో హనుమదాదివానరవీరులు. వీరివలన మీకార్యము సానుకూలపడును. వీరు కామరూపులు, విక్రమాఢ్యులు, అజేయులు, మేధాసంపన్నులు, కార్యాచరణనిపుణులు- వీరినిప్పుడు నలుమూలలకంపి సీతాదేవి తెఱంగు

నెఱింగి పిదప యచ్చటకు దాడి వెడలుట యుక్తము. నన్ననుగ్రహిం పక-కాలవిలంబనమునకు క్షమింపుము. నేను మీకు శరణార్థిని.

రాము—మిత్రోత్తమా: సూర్యనందనా!

సీ॥ వాసవుండుర్విపై వానలు గురియుట
యర్యముండు తిమిరాళి హరియుగుట
విధుడు శీతద్యుతి వెన్నెలగాయుట
జగదుపకారార్థమనగుట జేసి
శశ్విచిత్రము గాని కరుణాభవాద్యశుల్
శ్రీమిత్రుల కుపకృతియొనర్చు
టదివింతగాదు పద్మాప్తనందనసీవె
నాకుమిత్రుండవు నాయకుడవు

గీ॥ దాతవు వయస్యుడవు పరిత్రాత వరయ
సహనాయకుడు చేనింక నిఖిలరిపుల
నాలమున నోర్వ దక్షుండనైతి నిపుడు
ఘనుని నోడి సాధ్యంబ కార్యమగు నె

ఆర్త్రవినాశవము నపేక్షించి రావణుడు నాజనకరాజపుత్రింగొని చని యె. వానిపురమున నాదేవియున్నదో లేదో! ఏదున్నదో కనగొ నంతెను గాన నీవీరుల సత్వరంబ సకలదిక్కులకుంబనుపవలెను.

సుగ్రీ—మహాత్మా! ఈవానరవీరులందరును స్వామికార్యానిర తులే. అందరును భూరివివేకయుక్తులే. అందరును కాలకింకరనిభా కృతులే. అందరును శత్రులోచన భయకరరూపులే- వీరిలో యి చ్చవచ్చినవారిని జనకరాజనందనను వెదుక బంపుము.

రాము—మిత్రరత్నమా! రావణుడెచ్చటనున్నవాడో! యట కేగి సీతవిధమునెఱుంగి వచ్చునంతశక్తిగల వీరులెవ్వరో వారిని నీవేఱంపుము. సీతయుదంతము నెఱింగినపిదప మనము వారిపైకి దా డివెడలుదము. సర్వకార్యనిర్వహణదక్షుడవగు నీవు నాయండనుం డ నాకు విజయముసేకురుట వింతయా?

సుగ్రీ—దేవరికరుణనాపై గల్గియుండం జేసినన్నిట్లు పెద్దచేయుచున్నారుగాని దేవరయెడ నేజేయవలసిన కార్యము చేయు నాలసించినందులకు చింతించుచున్నాను.

రాము—ప్రమాదము ధీమంతులకుంగలుగుచుండును.

సుగ్రీ—ఓయివినతా! నీవు దేశకాలనయజ్ఞుండవు. కార్యాకార్యవినిశ్చయమునందు నిపుణుండవు గమనాగమనవిచారతత్పరుండవు. శైలసంకాసుండవు. బలవంతుడవుగావున చంద్రసూర్యాంశసంభవులగు శతసహస్రవానరులంగూడి హిమాచలవింధ్యమధ్యగతంబైన యార్యావర్తదేశంబు మొదలుకొని సరిద్గిరివనాకులమైన తూర్పుదిక్కునకుంజని బహుజాగరూకులై సీతాదేవినరసియొక్కమాసంబులో యిటకురంకు. లేకున్న శిక్షించెదను.

విను—మహాభాగ్యము రామభద్రునకు వందనములు.

రాము—విజయసిద్ధియగుగాక!

విను—(నిష్క్రమించును.)

సుగ్రీ—మారీచ సుషేణులారా! మీరిరువురును రెండులక్షల ప్లవంగవీరులంగూడి యార్యావర్తంబు మొదలుకొని పశ్చిమదిగ్భాగంబున నెల్లెడల జానకీదేవినరసి యొక్కమాసంబులో వెరిగిరండు. లేదేని శిక్షించెదను.

సుషే } మారీ } మహాభాగ్యము. శ్రీరామచంద్రా వందనములు.

రాము—కార్యసాఫల్యమునొందుడు.

సుషే } మారీ } (నిష్క్రమింతురు.)

సుగ్రీ—వనచరంపీరా! శతవలీ! నీవుబలవంతులగు లక్షవానరవీరులంగొని హిమాచలమున కవ్వలభాగమంతయు శ్రద్ధతో రామపత్నిని వెదకి యొకమాసములో రమ్ము. లేదేని శిక్షకు పాత్రుడవగుదువు.

శత—మహాభాగ్యము. రాజేంద్రునకు వందనములు.

రాము—సంప్రాప్త విజయుడవు కమ్ము

శత—(నిష్క్రమించును)

సుగ్రీ—మహాత్మా! రామభద్రా! ఈవాయునందను డైన యగు పరాక్రమశాలి భువనత్రయమునందును లేడు. ఇతనికిం బోసాటి, ఈతనికి సాధ్యకార్యమేదియు లేదు. పంచభూతములనుగూడ నితడు నిర్జింపగలడు. ఈలోకైకవిఖ్యాతుడు మనయందుండ మనకు కార్యసానుకూలమునకు సందియము మిసుమంతయు లేదు. గాన కార్యభార మీ హనుమంతుని తలపై నుంచుదము. వేగమేల సీతజాడ గాక యింకొక్కరు డీకార్యభారమును వహింపసమర్థుండుగాడు. ఇదినిశ్చయము. మతిమంతా! హనుమంతా!

ఉ॥ సాహసముం బరాక్రమము శక్తియు యుక్తియు సద్వివేక ము
త్సాహము దేశకాల విహితక్రమము న్వినయంబు నీతియు
న్బాహుబలంబు నీకె తగు మైథిలి నేగతినైన చూచి ర
మ్మో హనుమంత నీవు మది నుంచిన కార్యము కాకపోవునే?

హను—వానరాధిపా!

మ॥ తరులుం గూల్చెద నాకసంబు పగులన్ దాటించెదన్ మేరు నీ
ధరణి న్చూర్ణము జేసెదన్ భుజగుల న్ఖండించెద న్వాకతో
శరధివారితము నింకజేసెద మహీచక్రంబు భేదించెదన్
ధరణీపుత్రిని దెచ్చెద న్విభునకు న్భక్తి న్సమర్పించెదన్॥

సుగ్రీ—నీవంతటివాడవే యగుదువు. పవనపుత్ర. నీసహాయముననే కదా నేనీరాఘవుని మిత్రలాభంబొందుటయు. తన్మూలమున వనచరరాజ్యాభిషిక్తత్వము నొందుటయును. నీవు మాకు బంధుప్రియుడవు. (శ్రీరాముని వంక దిరిగి) రాజేంద్రా! ఈకపివీరుని యామ్యదిశకను పుదము. లంకాపురమార్గములును లంకాద్వీపమును గూడ బరిశీలించి సీతనెరింగి రాగలండు.

రాముః—అగును. మారుతి కార్యసాధనంబునందు నిశ్చితార్థకరుండనియే నాకనుం దోచుచున్నది. భర్తచేత పరిగృహీతుండై, కర్మంబులచేత పరిజ్ఞాతుండై యెప్పు నితనికి కార్యఫలోదయంబు ధృవంబు. గాన వీనియందు కార్యభారము నుంచదగును. హనుమంతా! ధీమంతా! నీవు గజగవయ నీలాంగద జాంబవదాదులం గూడి దక్షిణాదిశకరుగుము. లంక కేగి యందెల్లెడల నవలోకింపుము. రాక్షసులమాయలకు లోనుగాకుము. ఇంతకంటెను నేనెక్కుడుగ జెప్పనక్కరలేదు (ముద్రికనందిచ్చి) ఇదె మన్నామాంకితమైన రత్నముద్రిక. దీనింగని జనకరాజపుత్రి మత్సమీపమున నుండి చనుదెంచినవానిగా నిన్నెఱింగి నిరుద్వేగయై, వివిధసత్కారంబుల నిన్ను సంప్రీతుం జేయును. నా తేజంబును-పరాక్రమంబును-బలంబును-సుగ్రీవుని సందేశంబును-కర్తవ్యస్థితిని సూచింపవలయును. శుభంబు శీఘ్రమునగు. నీవు నా సీతకు నా చందంబు నంతయు నెఱింగింపుము. నా వాక్యముగా నిట్లనుము:

సీ॥ నీవు బాసినదాది నిలువక కన్నీరు
నేఱులై పాఱు చున్నదనుము
ఆనాడు మొదలుగా నాహారనిద్రలు
వైరివర్గములోన జేరెననుము
అనవరతమ్మును హాసీతయనుమాట
కితరమ్మునెప్పుడు నెరుగడనుము
నిను నెప్డుచూతునో యనుచింత యేకాని
అన్యచింతలుమది నరయడనుము
గీ॥ ఇన్ని దినములు నినుజూడకున్న నన్ను
నాగ్రహింపక మన్నింపుమంటిననుము
ఘోరసంతాపవహ్నిలో గూడిమిగుల
యుడికి ప్రాణావశిష్టత నుంటిననుము॥

(అని ముద్రికనొసంగును.)

సుగ్రీ } అక్కటా యెట్టి సంతాపకరములగు వాక్యములు
లక్ష్మ } వినవయ్యెను.

హను—(ముద్రికం గొని) ఈపలుకులువిని మాజనని జానకీ దేవి యెట్టియారాటము నొందునో! ఈముద్రికంగని యెంత యుప్పొంగునో కదా? మహాత్మా! రామభద్రా! సెలవొసంగుము. పోయివచ్చెదము.

రాము—కార్యము సానుకూలమగుగాక! తాతా! జాంబవంతుడా! నీవు హనుమంతునకు దోడుగనేగుము.

జాంబ—రామాజ్ఞ మహాప్రసాదము.

రాము—కుమారా! నీవు వీరిని తోడ్కొని కార్యమును సాధించిరమ్ము.

అంగ—మహాభాగ్యము.

(అందరును నిష్క్రమింతురు.)

తెరదిగును.

౭ రంగము.

స్వయంప్రభా గృహప్రవేశము.

(ప్రవేశము—హనుమదాది వానరులు స్వయంప్రభ.)

స్వయ—వానరవీరులారా! ఇదినానాద్రుమవల్లికానిచయ ప్రకాసితమగు వింధ్యాచలంబు. అదే ఉత్తుంగతరంగసంఘట్టన సముద్యద్ఘోరనిర్ఘోషణాస్పదమై యలరారు దక్షిణపారావారము. ఇటకు నూరుయోజనములదూరమున సముద్రమధ్యమున రావణపరిపాలితమగు లంకాపురమున్నది. ఇకమీకు శుభంబులమరు. మీరు లోకారాధ్యులరగుటంజేసి మయనిర్మితమగు నీగుహఁజొచ్చి మ

రల నివ్వాలకు రాఁగలిగితిరి. ఇది యితరులకశక్యము. నేను గుహాలోని కేఁగెదను. సెలవొసంగుఁడు.

ఆంజ—తల్లీ స్వయంప్రభా! నీదయచే నీయపారకరుణావిశేషముచే మేము మరల నివ్వాలకరుదెంచితిమి. గాని మాప్రభావమేమియును లేదు. మాకు కార్యము సానుకూలమగునటుల నాశీషంబులొసంగి మమ్మంపుము.

స్వయ—మీకు తప్పక విజయంబు సేకూరును. నేనేగద.

(నిష్క్రమించును.)

అంగ—అక్కటా! ఇప్పుడేమిచేయుదము. వానరాధిపుఁడు మనకొసంగినకాలమతిక్రమించినది. సీతాదేవి కానరాలేదు. మనము కిష్కింధ కేఁగితిమా సూర్యనందనుఁడు మనలశిక్షించునేమొ? ఇంక నీయాపద నెట్లు దాఁటఁగలము? అయ్యయో యేమార్గము సుస్ఫురింపకున్నదే?

ఉ॥ అక్కపినాథునాజ్ఞ మనమందరమున్ పనిఁబూనివచ్చి యీ
దిక్కునఁబోవఁజూచి నృపుదేవిని గానక యీబిలంబులో
చిక్కితి మిచ్చటన్ మనకు జెచ్చెర మాసమతిక్రమించె నిం
దొక్కరమత్తెఱంగెరుఁగ ముష్ణకరాత్మజుఁ డుగ్రుఁడారయున్॥

మరియుపుష్పభారానతాగ్రంబులైన లేమావిగున్నలబుతువు నవలోకిండు. అయ్యవి వసంతకాలమున ఫలించునట్టి వృక్షంబులు. శిశిరాదిబుతువుల పుష్పించునట్లు పుష్పవంతంబులగుటంజేసి వసంతకాలము ప్రత్యాసన్నంబయ్యెను. ఇప్పుడు శిశిరకాలంబు ప్రవర్తించుచున్నది. సుగ్రీవుండు మార్గశిర్షమాసమునందు సేనలంగూర్చి పౌషమాసంబవధియొసంగి సీతాన్వేషణార్థంబు వానరులనెల్ల దిక్కులంబనిచెను. ఇప్పుడు పుష్యమాసంబతిక్రమించె. మాఘమాసంబు వర్తించున్నది, కావున వసంతకాలంబు ప్రత్యాసన్నంబగుటకు సందియములేదు. బిలాంతరవర్తులమైన మనకు సుగ్రీవపరికల్పిత మాసంబతిక్రమించెను. మనమావిధము నెరుఁగము. శిశిరకాలచిహ్నాభూత పుష్పసందర్శనంబున వసంతకాల సమాగమంబెరింగిన వారము మన

మాశ్వయుజమాసంబున హనుమత్ప్రేరితుండై సు
గ్రీవుని చేతఁ ద్విపంచరాత్రసంఖ్యచేత నియమింపఁబడి సమాహూ
తులమైతిమి. పదంపడి మార్గశిరమునందు లక్ష్మణచోదితుండైన
సుగ్రీవునిచేత దశరాత్రసంఖ్యచేత సమాహూతులమై యతనివల
న పౌషమాసంబవధివడసి సీతాన్వేషణార్థంబరుగుదెంచితిమి. గావు
న నాశ్వయుజమాసంబు మొదలుకొని కాలసంఖ్యచేత వ్యవస్థితుల
మైన మనకు కాలవిస్మరణంబు సంయుక్తంబయ్యె. ఇంక మనకు క
ర్తవ్యంబెయ్యది. ప్లవంగపుంగవులారా! మీరు సుగ్రీవునకుంగూడ్ప్ర
సుతుప్రిలరు. మంత్రాలోచనములందు మంత్రులరు-ధీరులు- సాత్త్వి
కులు- నీతిశాస్త్రకోవిదులు-శూరులు-మహానుభావులు. ఇట్టిమీరెల్ల
రును నన్ను బురస్కరించుకొని కార్యభారము నూని వచ్చినవారు.
సూర్యనందను డిడినగడువు మీరినది. మార్తాండనందనుని యాజ్ఞ
మీరి మనజాలము. మనకు మృతినిశ్చయము. సుగ్రీవుడు తీక్ష్ణ
స్వభావుడు- స్వామిభావవ్యవస్థితుడు-గావున నపరాధులమై మనలం
జూచి యనుకంపదలంపక చంపంజూచును. అదియునుంగాక నతం
డు మాతండ్రివాలికారణంబున పూర్వవైరంబుదలంచి నన్నుంబరిభ
వించుటకు సమయంబన్వేషించుచుండు. మహాత్ముండగు రాముని శాస
నంబు నిరాకరించిన దనకు కీడుమూడుననుభయంబున యావరాజ్య
పదంబునందు నన్నభిషిక్తుం జేసెగాని తనంతందాను కృపావిశేషంబు
నబూన్చినవాడుగాడు. ఇప్పుడు కృతాపరాధుండనైన నన్ను నిస్సం
శయముగ వధించును. ఇప్పుడతనిచేఁజచ్చుటకంటె సర్వంబును పరిత్య
జించి పుణ్యంబైన యీ సాగరానూపంబునందు ప్రాయోపవేశం
బు జేసి ప్రాణంబువిడుచుట మహోదయంబని తోచుచున్నయది
ఇంతకంటెను ప్రస్తుతముచేయదగిన కర్తవ్యమేమియును లేదు.

హను—అంగదకుమారా! నీవిట్లు చింతింపతగదు. ప్రాణ
ములను పరిత్యజించుట కుద్యమించుట నీచాతినీచప్రయత్నము.

సీ॥ అనఘుయుత్సాహవంతుడ వాలమందు
బగతులనడంచునట్టి దోర్బలయుతుడవు

భవ్యుడవు వాలిభంగి ప్లవగరాజ్య
భూరిభారంబు దాల్చనోపుదువు నీవు॥

నీకు సుగ్రీవునివలని భయం బావంతయును లేదు. అతడు నీకు పితృవ్యుండును, సత్యప్రతిజ్ఞుండును, దృఢవ్రతుండును, శుచియును, ప్రీతికాముండును, విశేషించి నీజననియగు తారకుం బ్రియుండును గావున ఆయమకు బుత్రుండవగు నిన్ను హింసింపదలంపడు. ఈపలవని భయంబువిడిచి మమ్ము పురస్కరించుకొని సుగ్రీవు పాలికిం జనుదెమ్ము. అట్లయిన ప్రశాంతంబున నిన్నాతడు కపిరాజ్యమున కభిషిక్తుం జేయును.

అంగ—మతిమంతా! ఆసుగ్రీవునియందు ధైర్యస్థైర్యశౌచార్జవములు వెదకిచూచినను లేవను తెరంగును నీవెఱింగినదే కదా!

సీ॥ ధర్మంబు దలపక తల్లితో సరియైన
యన్నభార్యను కామియై వలచె
నరయ జ్యేష్ఠభ్రాత యనక వాలినిఁ గొంక
విడిచి చంపించె భూమిభుజు చేత
రాక్షసుజంప రంధ్రంబు చొచ్చిన వెండి
రాకుండ గుహవాత రాఁ బెట్టెనె
దనకు మేల్చేసిన ధరణీశు కార్యంబు
మరచియింటసుఖంబు మరగియుండె
గీ॥ అతనికెయ్యది సుగుణంబు లరసిచూడ
చపలచిత్తుండు క్రూరుండు శఠుడు మత్తు
కాముడగు బుద్ధిహీనుండె లోకజీవి
తాశగలవాడు కోయనె యతనిపొందు॥

ఇట్టిదుర్మార్గునికడకు నేబోవజాలను. రాజ్యకాంక్షచే నిదియే యాదనని నన్నుం జంపును. వానిచే జచ్చుటకంటె నిచ్చోటజచ్చుటయే శ్రేయస్కరంబు. గాన నిచ్చటనే మౌనినై–నిరాహారినై యోగవిద్యానిరతుండనై మేను బరిత్యజించెదను. గాన మీరు కిష్కింధకు బోగి యచ్చట మాతల్లిమొదలగు వారికెల్లరకును శ్రీరామచంద్రున

కును నా చండమము నెఱింగింపుడు. ఇదియ నాయభిమతము. విశేషించి జననియగు తార యేకపుత్రయు సాన్రోశయు, తపశ్వినియు గావున, మృతుండనైన నన్నుఁ గని పుత్రమరణశోకంబు సహింపజాలక నిశ్చయంబుగా బ్రాణంబులు పరిత్యజించునట్లుగాకుండ నద్దేవిందగిన విధంబున ననునయాలాపంబులం దేర్పుడు. ఇంక నేనీ జీవముల భరింపజాలను. (ప్రాయోపవిష్టుండై) ఓరామా తారక నామా! భక్తజనమనఃకామా! దశరథరామా! నన్ను నీదరిం జేర్చుకొనుము. నాదోసముల మన్నింపుము. నీకై రావణునితోఁ బోరి మరణించిన జటాయువున కొసగిన యుద్గతులను నాకొసంగుము.

మూలనొదిగియున్న సంపాతి—— ఆఁ—ఆఁ- ఎమనుచున్నారు? జటాయువా! రావణునిచేతనా! నిహతుడయ్యెనా! నిజమే!! నిజమే!!! చెప్పరే యావృత్తాంతము. నేను జటాయువునకుసోదరుడను సంపాతియనువాడను.

అంజ——అయ్యా! పూజ్యుడా! రావణాపహృతయైన జానకీదేవిని విడిపించుటకు రావణునితోఁ భయంకర సంగర మొనర్చి తుదకు గాలవశమునొందె.

సంపా—— హా సోదరా! వీరాధివీరా! తుదకొక్కరక్కసునిచే హతుడనైతివే! అయ్యయో! యెంతఘోరముజరిగినది.

అంజ——అయ్యా! గతించినదానికి విచారించిన ప్రయోజనమేమి? జీవులు పుట్టుచుండుటయు గిట్టుచుండుటయు ప్రకృతిధర్మము. బుద్ధిమంతులగు మీవంటివారిట్లు విచారించుటతగదు. నీ చందము మాకు వింతగానున్నది. పక్షములు దెగినట్లుండనేల?

సంపా——నేనును నాతమ్ముడు జటాయువును పంతమ్ములాడి సూర్యమండలముకడ కెవ్వడు శీఘ్రమున నేగగలడని యేగితిమి. అప్పుడు సూర్యతేజముచే సొమ్మసిలుచున్న జటాయువునకు నాపక్షములడ్డుపెట్టితిని. ఆ ప్రచండకిరణుని చండవేడిమిచే నాపక్షమ్ములు దగ్ధమైనవి. ఇప్పుడు నాకు రెక్కలుమొలుచుచున్నవి.

హను — ఇప్పుడెట్లు మొలుచుచున్నవి?

సంపా — సీతాన్వేషణమునకై యరుదెంచిన హనుమదాదులను దర్శించిన తోడనే నీపక్షములు వచ్చునని మాగురువుగారు శాపోపహతినొసంగిరి దానం జేసి మీగా హనుమదాదులనియెరింగితి. సీతాదేవి లంకలో రావణాధీనమునను న్నది. మీరేగనచో నామె మీకగాన్పించును. నేనేగెద.

అంగ — ఆం- ఆం- జానకీదేవియా- లంకలోనున్నదియా? ధన్యుడను. ధన్యుడను ధన్యుడను.

సంపా — వానరవీరులారా! మీదగ్గ్రహమున విగతశాపుడనై నేగుచున్నాను.

(నిష్క్రమించును.)

హను — వింటిరే మీరెల్లరును సంపాతివచనములను మనమిపుడు లంకాపురంబున కేగవలసియున్నది. ఇది మనకు ముఖ్యకర్తవ్యము.

అంగ — అదిగో దక్షిణసాగరము. ఇప్పుడిక లంకాద్వీపము నూరు యోజనముల దూరమున్నది. ఈనూరుయోజనములను దాటగలిగినవాడు ఎవ్వడో బుద్ధిమంతులగు మీరు బాగుగయోచించి వచింపుడు

వాన — (మిన్నకుందురు)

అంగ — వానరవీరులారా!

ఉ॥ మీరుభుజాబలాధికులు మేయపరాక్రమశీలురి
ట్లూరక యుండజెల్లునె? పయోనిధి నెవ్వడు యెంతదవ్వు
పారగ దాటనోపును? బలాబలముల్దలపోసి చెప్పుడే
పారగ, రామకార్యమెట్లులైన నొనర్పు టవశ్యమేకదా!

గజ — నేను పదియోజనములదూరము దాటగలవాడను.

గవా — నేనిరువదియోజనములు దాటగలను.

గవ — నేను ముప్పదియోజనములు దాటగలను.

శర — నేను నలువదియోజనములు దాటగలను.

గంధ — నేను ఏబదియోజనములు దాటగలను.

మైంద — నేనఱువది యోజనములు దాటగలను.

ద్వివి — నేను డెబ్బదియోజనములు దాటగలను.

జాంబ — నాపయసునాడు నాకు వైనతేయుని కంటెను, పవనునికంటెను, మిక్కుటమగు జవముకలిగియుండెడిది నాటిదినములలో నేజేసిన మహాద్భుత

త్యములు వర్ణనాతీతములు. శ్రీవిష్ణుడు వామనావతారమున బలిని బంధించిన సమయమున త్రిభువన వ్యాప్తమగునతని దేహమును యయ్యేడు మారులాసమయమున నేప్రదక్షిణమొనరించితిని సూర్యుడు పొడుపు కొండనుండి యస్తశిఖరికేగులోన నాదూరమును నేనొకజాములో బోయెడివాడను విశేషించి యిప్పుడు వృద్ధుండ నైతి. బలపరాక్రమంబులు నానాటికి క్షీణించుచుండె. గావున దూరగమనంబు భరంబైతోచుచుండు రామకార్యం బవశ్యంబాచరణ యోగ్యంబు గావున నేనిప్పుడు గంబదియోజనంబులు దాటంగలవాడను.

అంగ—పూజ్యుడా! తాత! నీవనుపమానుపమానుడవు నీతోడ సరియగువారము మేము గాము.

జాంబ—నీవు వాలివలెనె మాకురక్షణకర్తవు

అంగ—ఇంక నీకార్యమునకు నేనేపూనుకొనవలెను.

చం॥ వననిధిదాటిపోయి నృపవల్లభ గానక యేనుక్రిమ్మరన్
జనపతితోడ నేనునుచు సమ్మతిజెప్పుదునూరకేగి, యా
దినకరపుత్రుడిద డిముల దిక్కరిచావగ జాల, వేగ నే
యనువునసైన నేగి వసుధాధిపు దేవినిజూచివచ్చెదన్॥

జాంబ—యువరాజా! మేమెల్లగమును నీయనుచరవర్గములోనివారము. మేమండియు నిన్ను కార్యాచరణమునకు బూననిచ్చెదమా? శ్రీరామభద్రుని కోర్కెదీర్చుటకును, సుగ్రీవునియాజ్ఞ నిర్వహించుటకును, ఈజలార్ణవమును తరించుటకును, శ్రీరామపత్నియగు జానకీదేవిం జూచుటకును, మరల నిరపాయముగ వచ్చుటకును దక్షుడగు నీమహావీరుడు- నిరుపమానపరాక్రముడు- వాయునందనుడు- హనుమంతుడుండ నీవేలపోవలెను? విచారమేలపొందవలెను?

అంగ—భాగ్యము- భాగ్యము- కృతార్థుండనైతిని. విగతవిచారుడనైతిని,

జాంబ—శ్రీపవనదనా! నీవు జననీతోక మంబుల, సుగ్రీవలక్ష్మణశ్రీరాములను సాటివచ్చెదవు. బలమును, తేజంబును, బుద్ధియు, పౌరుషంబును, విక్రమమును, శౌర్యమును, సర్వభూతములకంటె నీయందు మిక్కుటముగనున్నవి. బాల్యముననే ఫలభ్రాంతి భానుని గబళింపనెగిన మహావీరుడవు. వేయేల నీకు దక్క సముద్రలంఘనకార్య మింకొకరికి సాధ్యము. లెమ్ము. వారాశిందాటి సురారిపీటికింబోయి మహీసుతను వెదకిచూచి శుభంబున మరలి సత్వరంబునరమ్ము.

హను—తాతా! ఈస్వల్పకార్యమున కింత చింతింపనేటికి?

6 అనుబంధము.

సీ॥ వాలవిక్షేప దుర్వారవాతాహతి
జలధరంబులు తూలిమలలడాఁగ
నతులభుజోరు వాతాతివేగమున నం
భోనిధి గ్రాహములుమూర్ఛనొంద
గమనీయ వక్షోవిఘట్టనంబున శైల
వృక్షషండంబులు విరిగికూల
దారుణాశని సన్నిభోరుజవంబున
పృథ్వీధరంబులు పిండిగాఁగ

గీ॥ ఏకజలరాసి నవలీల వేగదాటి
శంకనించుక బొందక లంకఁజొచ్చి
సీతఁగనుఁగొని కృతకార్యసిద్ధినగుచు
నేగుదెంచెద ముదమొందుఁడెల్లకపులు॥

వాన— మారుతికి జయమగుగాక- విజయమగుగాక!

అంగ— పూజ్యుడా! నీవు మాకు జేదోడుగానుండ సాధింపనశక్యంబగు కార్యములెవ్వి? నీచే మేమెల్లరమును కృతార్థులమైతిమి. మనగంటిమి- మహానందభరితులమైతిమి. నీనోటనుండి యీభవ్యవాక్యములు వినినతోడనే కార్యసానుకూలఫలము కరతలామలకమని నిశ్చయించితిమి.

హను— పారావారమును తరించి యిందాద్రిది గశులబట్టి వారపురంబుల రసి జానకిం గనుఁగొనియెదను. అందు దేవి కానరానిచో,

చ॥ పరువిడి మూడులోకములు భస్మముచేసెద, శైలశృంగముల్
పఱియలు వాపెదన్, బుడమివ్రచ్చెద, మృత్యువుబట్టి దున్మెదన్,
దురుసున మేఘముల్ విరియ ద్రోలెద, దాఁపెద నేనుదీవులున్,
శరధి కలంచెదన్, వెదకి జానకిఁదెచ్చెద భర్తకిచ్చెదన్.

అతిజవసత్వశాలినై- అఖిలలోకభీకరుడనై- అతిభయంకరుడనై- యంబుధిందాటునప్పుడు అమృతకలశమునుంగొని యరుగు ఖగేంద్రుఁడోయని సురలోకమాకలత వహింపజేసెదను.

అంగ— మహావీరుడై నీవేకార్యమునైన నశ్రమంబున సాధింపఁగలవాడవే, యిందు సందియమేమియు లేదు. గాక నుమి కామరూపులు మాయా ఘలువారిని

జాగరూకతతో చూచుకొనుచుండవలెను. లంకాపురమనేకవరరాక్షసరక్షితమై యు నపతరము నలరుచుండును. నీవప్రమత్తుడవై మెలగవలెను.

హను—శ్రీరామచంద్ర పాదారవింద సంజాతమరందప్రమత్తచిత్తుడనగు నన్ను రాక్షసులు గికురించుగా! కికురించగలరా? రాక్షసు లేయున నేల – పదునాల్గులోకములవారును నన్ను మార్కొనగలరా! దరిజేరగలరా? తేరిమాడగలరా? మన్నామశ్రవణమాత్ర భయకంపితదేహులై ప్రాణములనువిడువరా!

అంగ
జాంబ } నిజము-నిజము. మారుతీ నీపలుకులు.
తార

అంగ—లోకైకవీరా! ఇంకజాలమేల.

క॥ గురుల ప్రసాదంబున, ముని
వరుల ప్రసాదమున, గీశ వరులప్రసాదో
త్కరమున, నివిప్పుడు న
త్వరముగ నీయంబురాసి దాటుము లీలన్॥

నీవు వచ్చునంతవఱకును జీవితములు నీయాధీనములు సేసి యేకపాదస్థులమై, నిలచి యుండెదము సుమా!

హను—వానరోత్తములారా! నేను జవంబున నాకసంబున కెగయుటకు పాదంబులూనిన నిమ్మహీధరింపజాలక కృంగిపడును గావున నిమ్మహేంద్రనగంబు శిఖరంబెక్కి యటనుండి దాటెదను. గాన రండు.

7 అనుబంధము

వాన—మేలు మేలు. వాయునందనా! మేలు.

అంగ—రండాలసింపక.


(అందరును నిష్క్రమింతురు.)

తెరదిగును.

ఇది ద్వితీయాంకము.

శ్రీ

లంకాదహనము.



తృతీయాంకము

ప్రథమరంగము-లంకాపురప్రాంతప్రదేశము.

(ప్రవేశము - హనుమంతుడు.)

8 అనుబంధము.

హను—(స్వగ) ధన్యోస్మి- ధన్యోస్మి- వసుధపై నెట్టి లంకాపురప్రవేశం బొందుగలదని నేదలంపలేదు. ఈలంకాపురంబు సుగమమైన దారిని సాధింప నలవిగానట్లుదోచుచున్నది. రావణుండు పాలించు నీమహాపురమున కా రాముడెట్లురాగలండు? సాంద్రానందమునొందు వానరయూథముల చేనిచేతనైన నిది దుర్లభము. అంగదునకు, సుగ్రీవునకును, నీలునకును నాకును గాక నీపురము నన్యులుబ్రవేశింపనోపరు. (యోచించి) క్రూరకర్ములును, అధికబంధుసత్త్వులును, తీక్ష్ణతేజులును, అమితవిక్రములును, రణవిహారచతురులును నగు దైత్యవీరరక్షితమగు నీపురంబును నేనుమాత్ర మెట్లుప్రవేశింపగలుదును? (యోచించి) ఇదిపరాక్రమము జూపుటకదనుగాదు. రాత్రిసమయంబున నీపురంబుబ్రవేశించి లక్ష్యాలక్ష్యంబగు రూపంబున జానికింబరిశోధింపవలయు. (యోచించి) క్రూరస్వభావుండును, ఘోరాకారుడును, మాయలనెరుగు నెరజాణగినవాడును నగు రావణుడు గసాంత నేనేరీతి నీలంకబ్రవేశింపగలను? ఎట్లు సీతనన్వేషింపగలను? అక్కటా శ్రీరామచంద్రుండు నన్నునమ్మి నాచేతనే యానవాలిచ్చెను. ఇప్పుడాతనికార్యమేమగును? సీతచందమెట్లెరుంగగలను! దురహంకృతిగలవారలు కార్యములంజెఱతురు. సముద్రలంఘనప్రయాసము వ్యర్థకార్యంబౌటమార్గమేయ్యది? లెక్కకుమెక్కువైన సంఖ్యలనిక్కుసులు వెక్కసముగ గ్రిమ్మరుచున్నారు. ఇక్కడ నను వారుమీరిచినచో బవిరిక్కను. గాన తపవుండరాదు. అయిన నెం తజోవలయును? (యోచించి) గాత్రసరూపమున పురములోనికేగుదునా? అయ్యో ఏమీనాభ్రాంతి, నా సమీపమునగుచుండగ నీపురంబుదొరనిలుచునైనను శక్యంబా! సాగ[illegible] మరరయేకాపమున పురంబున ప్రవే [illegible] జానకీ[illegible] ట్లుచూచెదను? (యోచించి) [illegible]

సరింపవలయు. సూర్యుడస్తాద్రిం జేరువఱకిచ్చటనే డాగియుండి రాత్రిసూక్ష్మ రూపమున నీపురంబును ప్రవేశించెదను

(నిష్క్రమించును.)

తెరదిగును.

ద్వితీయరంగము—లంకాపురప్రాకారము.

(ప్రవేశము_లంకయనురాక్షసస్త్రీ.)

లంక—మా రావణుఁడు సీతందెచ్చి పురమున నుంచినదిమొదలు సర్వదా దుర్నిమిత్తములే తోఁచుచున్నవి! లంకకేమికీడు రానున్నదో తెలియదు. చిరకాల మనుండే యీపురము నతిజాగరూకతతో గాపాడుచున్నాను. కాని యికనెట్లుండునో తెలియజాలము. నేడు నామది మఱింత యాందోళనమొందుచున్నది. యేమికానున్నదో? కానున్నదికాకపోదు. దీనికై వగచిన నేమి ప్రయోజనము అదే చంద్రుడు తనచల్లని తెల్లనికిరణములచే నీపురసౌధాగ్రములను ద్విగుణీకృతశోభావంతములగ నొనర్చుచున్నాడు. నేనును జాగ్రత్తగా పురమును గాచెదను. (ఇటు నటుజూచి) ఏమోసరి

(ప్రవేశము— హనుమంతుఁడు.)

హను—ఈవికృత స్వరూపిణి యెవ్వతె?

లంక—(కొంతవడియట్టెచూచి) ఓరీమర్కటాధమా! నీవెవ్వఁడవు? ఇందేలవచ్చితివి? అవార్యభుజాబలశాలి రావణుఁడేలు మహానగరంబిదియని నీవెఱుంగవా?

హను—ఓసీ! ఈపురద్వారమున కావలియుండి క్రూరభాషణంబుల నన్ను వెఱపించెదవేల? నాతోఁ బ్రకదు నష్టమైనదానవు నీవెవ్వతెవు? ముందుగా నీచందము నంతయు నెఱిఁగింపుము. పిదప నా నెలంగెఱింగించెదను.

లంక—ఓరీవదరుబోతా! నేను లంకయనుదానను. నీయనిమిషకంటకుండగు రావణునిపంపున నేనీపురంబు నహరహంబుగాచియుండెదను. ననుగానకుండ నీపురంబెవ్వరికిం జొరశక్యంబుగాదు.

హను—రాక్షసీ! ఈపురంబునగల్గు వప్రంబులును- వనంబులును, గోపురంబులును- విశాలగృహంబులును- కూటంబులును, మణివినిర్మితహర్మ్యంబులును- సౌధంబులును, చూడ్కి విందుగా చూడవచ్చినవాఁడను.

లంక—ఓరీవనచరా! నీవీపుర సౌభాగ్యమును జూడవచ్చితివా? అట్లయిన

చో నన్ను రణంబున నోడించినగాని నీవీపురములోని కేగఁజాలవు.

హను—రాక్షసీ! కయ్యమేల? నేనీపురంబునంతయు నొక్కసారి దిలకించి మరల సత్వరంబున వచ్చెదను.

లంక—ఓరీ—యేటిమాటలివి? రమ్ము రణమిమ్ము. నాకనులయెదుట బడి నీ వెట్లు జీవించిపోగలవు?

9 అనుబంధము.

హను—ఓసీ అబలా! నీకేలనే యంతయుద్రేకము?

లంక—ఓరోరి కోతిగా! నేనబలనురా! నేనబలనో సబలనో యీముష్టిప్రహారమే నీకుందెలుపగలదు. (అనిగుద్దును)

హను—ఓసీ! చెడియెదవని నే జెప్పినపలుకులు నీకు గుచ్చుకొనకపోయె. నీ తలప్రాతయిట్లుండె దీనితో నీయాయువంత మొందును. (అనిగుద్దును.)

లంక—(నేలఁబడి) హా తెలిసె-తెలిసె. సమీరనందనా! నీకు జయము గలుగును. లంకకు చేటుమూడును, నన్ను విడువుము. వీచే నేను నిక్కముగ నిట్లైతిని. ఎప్పుడు వానరుడొక్కఁడు నిను నిర్జించునో యప్పుడిక్కడ చేటుగాడునని విరించి నాతో వచించెను. అతనిమాట యసత్యము కాదు. అనసూయవిడి నీనందనమున నేడుకలిగెను. జానకీవ్యాజంబున నీవారిగ రాక్షసులందరు గూలెదరు. సమరరంగమున రావణుడు మరణించును. వాయునందనా! నీకిష్టంబైన నింకనిశ్చయముగ బ్రవేశించి జానకినెల్లెడల వెదకికొనుము. మరియు వచ్చినపని ప్రయత్నము దీర్చుకొనుము. ఈపురద్వారమును దాటునపుడేడమయ్యెడును బుండుగనుంచుము. నాకు నీసందర్శనభాగ్యమున శాపమునశించినది యింక నేను నాలోకంబున కేగెద శెలవొసంగుము

హను—మహాభాగ్యము.

లంక—(నిష్క్రమించును)

హ—ఇంక నాకీపురంబున విజయంబుసిద్ధంబు. ఆదే వరచంద్రుఁడు మనోహరముగ బ్రకాశించుచున్నాఁడు.

క॥ జలధికడ లెత్తి మ్రోయఁగ,
గలువలు వికసింప, లోక గతదుఃఖంబుల్
దొలఁగఁగ, భూతవ్రాతము
లలరఁగ, జందురుండు పొల్చె నంబరవీథిన్॥

నేనింకపురంబున శీఘ్రంబుగఁ బ్రవేశించుటయే శ్రేయస్కరంబు

(అని నిష్క్రమించును) తెరదిగును.

తృతీయరంగము — రావణాంతఃపుర ప్రాంతము.

(ప్రవేశము - హనుమంతుడు)

హ — ఇంక చేయవలసినదేమి?

చ॥ కరిరథవాజిశాలలు పరిగ్రహశాలిముఖ్యచాపశాలలున్
గురుతరవాద్యశాలలు మనోహర నూతనచంద్రశాలలున్
[illegible] మగు మించిన కాంచననాట్యశాలలున్
సురుచిరచిత్రశాలలను జూచితి నెంతయు పూన్కి మీరఁగన్॥

[illegible] మహత్త్రియాంతఃపురప్రాంతముల వెదకితిని. [illegible] కాని [illegible] (అని చూచి) [illegible] జానకీదేవి [illegible] దీనితేజస్సు [illegible] పద యన్వేతియగు. ఇట్టి సర్వశుభలక్షణలక్షితయైన యీ తరుణి ఘోరకార్యమొనర్చుట వింత గానున్నది (విచారించి నివ్వెరపడి) ఎవ్వరీకాంత? సీతాదేవియా? ఆమె యొమైనచో,

చ॥ చలువలుగట్టి, హారములు చక్కఁగ దాలిచి, సుగంధ చందనం
బలఁది, ప్రసూనముల్ కబరియందు ఘటించి, మదంబుగ్రోలి, త
మ్మలము నొసరించి, కన్నుగవ మోడ్చి రతిశ్రమజాతఘర్మవా
ర్యలిత శరీరయై యాలసి క్రిక్కున నీసతి నిద్రవోవునే!

కాదు కాదు. శ్రీరాముని నెడబాసి దివ్యమాల్యాంబరాభరణభూషితయై రాక్షసేశ్వరుని భజించునే! గావున నీపడతి సీత కాదు. ఇంక చేయవలసినదేమున్నది? అక్కటా! నేనేమిచేయుదును. ఎందు వెదకెదను? రామభద్రా! (నిష్క్రమించును)

తెర దిగును.

చతుర్థరంగము—రాజమార్గము.

(ప్రవేశము హనుమంతుడు)

10 అనుబంధము.

హను.—అక్కటా! సురగరుడోరగకిన్నర సిద్ధసాధ్య విద్యాధర యక్ష రాక్షస భామినులం గంటిని గాని జానకిం గనజాలనైతిని. భయంకరాకారులను, మహోశ్వలులను, దీర్ఘవిరూపదర్శనులును, భీషణమేఘనాదసదృశకంఠధ్వానులును, నగు రాక్షస భామినులను వెదకి యాదేవిప్రాణముల హత్యజేసినారో కాకున్న నేల కానరాకుండును.

సీ॥ కంటినూతన సౌధకాంచన ప్రాకార
హీరకృతద్వార తోరణములు
చూచితిఁదపనీయ శోభావిశేషాభి
రామరామాలయ స్తోమములును
పరికించితి విశాల ధర్మమాణిక్యసం
కలితవిచిత్ర సంజవనములును
శోధించితిఁదమాలసురభి చందననీప
దాడిమవరవృక్షోద్యానములును
గీ॥ కలయ వెదకితి కేళీగృహాలయములను
నెమకితి సమస్తవీధి ప్రాంతనికరములను
రమ్యగుణమండనంబైన రామువిభుని
గరితనెందును బరికించి గాంచనైతి.

నేను నిర్భాగ్యుడను. గాకున్న జానకిం గనజాలకుందునా? ఆతల్లియీపురంబున నున్నట్లు సంభావితపడియుండె. మఱియునిప్పుడు లంకయంతయు వెతకి చెప్పెను. వానరునాతోకల్లలాడుదురా! కాకున్న భూమియందున్నయేల కానరాకుండును. అక్కటా రావణా! ఎంతఘోరకార్యము చేసితివి! నీ నెత్తిపిడుగుపడదా! అయ్యో యింకెక్కడజానకి.

సీ॥ రామాస్త్రభీతుడై రావణుండు హరించి
వనమధ్యమున బాలనైచేసెనొ?

ఆకాశ. ధమున నరిగెడుతరి వార్ధి
దగజూచి హృదయం.బు పగిలెనేమొ?
విబుధకంటక శాపల పీడితయైచాల
బడలి ప్రాణంబులు విడిచెనేమొ?
రయమున నాజను వేళ రాక్షసాంకమునమా
ర్గా సలేక జలధిలో గూలెనేమొ?

గీ॥ తనకులోచితధర్మంబు దప్పకుండ
అరసి రక్షింప కోనుచున్న దగుటజూచి
కెంలిపంక్తిముఖుడు భక్షించెనేమొ?
పడతియునికయు గాకయున్న నెట్టికున్న?

అనవరతంబు నాయందు దైన్యమున్నగనగ్గై [illegible] రామ [illegible] వాపోతె యా పు ప్రాణంబులు విడిచెనో లేక రావణుడాక్రోశంబున సంహరించెనో! గాని దాని నేలకాన్పింపకుండుని ఇంక నేను శ్రీరామచంద్రుని సమక్షమునకెట్లుబోయెదను? సీత నెందుగాననైతినని చెప్పితినేని రామప్రాణహాని రూపదోషంబు కలుగును చెప్పనైతినేని స్వామిద్రోహరూపపాపంబు సిద్ధించును ఇది పరస్పరవిరుద్ధంబుగా దోచుచున్నయది ఇంక కర్తవ్యం బెయ్యది? రాముని పాటుగాంచి లక్ష్మణుండంతే మొందు. రామలక్ష్మణుల నెడబాసి భరతుడు బ్రతుకడు భరతుడట్లగుటంబు సంప్రాప్తమటంబు [illegible] ఆ [illegible] మేధావియగు శత్రుఘ్నుడు పంచత్వంబునొందును. [illegible] కౌసల్య [illegible] యును సుమిత్రయు [illegible] రాముని పాటుగాంచి సుగ్రీవుడు [illegible] సుగ్రీవుని [illegible] మరణించును. [illegible] "సావిత్రి [illegible]" [illegible] డును. గాన నేను [illegible] బు ద్రెదను. ([illegible]) ఛీ! ఛీ! యిది మూర్ఖపుబుద్ధి. శ్రీరామపత్నిం జూడక క్రిమ్మరనీపురంబు [illegible] ప్రాణంబు వెద కిదని? అయ్యో! యిది నాయందియ్యాసని [illegible] [illegible]ంబుల నతి జాగ్రత్తతో వెదకితిని. ఇంక నే జూడని స్థలంబు లేవి యీపురంబున గలవు? లేవు! లేవు!... .... [illegible] నీలంకనిశ్శంకముగా క్రిమ్మరి వెదకెద. మరియు [illegible] సుఖంబుగ రుగాక .... (నిదానించి) ఆమూలనేమో విహంగకలకలారవములు వినవచ్చు ([illegible]) అదిగో ఆ యుందిటనో

కట్టి హనుమంతుని బట్టుకొని పోవుచున్నారు కానవచ్చుచున్నది అంగ జానకియుండు నేమొయ్యని యూసపోవుచున్నది గానినిలుచుబూసొచ్చి యుద్ధముకావచ్చిన రాక్షసులు సగుండుచి సీతం గాచి లపస్వికను. నలుబుంబోలె రామచంద్రునకు ద్వేషముని సమర్పించెదను. రామా! మేఘశ్యామా! జానకీమనోహరా!

ఉ॥ శ్రీకరుడు పాపచింతనసమస్తదుర్ముఖ రాముడు లోకరక్షకుం
డాయువలని చక్రవర్తియగు దు రాత్ముడు దశకంఠుని చే భుజా
దారబలాభిభూతయయి దిక్కులేకయుండుచున్న యీ
ధారుణిపుత్రిని కాపాడ ధైర్యము కాయగ గాక నెమ్మనికీ॥

నిష్క్రమించును.

(తెరదిగును)

ఇది తృతీయాంకము.

లంకాదహనము

చతుర్థాంకము.

అశోకవనము (అశోకవృక్షముక్రింద రాక్షసావృతయైనసీత)

సీత— అయ్యోదైవమా!

11 అనుబాధము.

హా! రఘూత్తమా! హా కరుణాలవాల! హా కౌసల్యాతనూజా! మిమ్ము బాసితిని హా! పుణ్యాత్మా! సుమిత్రాతనూజా! లక్ష్మణా! నిన్నుదురుక్తులాడిన ఫలము నేననుభవించుచున్నాను. జలనిధినడుమ మహావేగనిహతయై పోవుయోడకైవడిని, నూతనాంబునిహతమైన పెన్నేటి గట్టుచందంబున, శోకవేగ నిహతనైనశించెదను. మరిరామునికన్నులజూడను. జూడను. జూడజాలను.

రాక్షసస్త్రీ— చచ్చియేమనుభవించెదవు మా రావణునివరించి ఇష్ట సౌఖ్యంబులననుభవింపుము. నిరంతా మోకాలోద్దండదానవీవే. వరించుము, మా రావణునివరింపుగ బాగుగ యోచించుకొనుము చంద్రోదయమువఱకు నీకుంగడువొసగితిమి మరమేమును మాటాడను (యోచించుకొనుము).

ప్రవేశము హనుమంతుడు.

సీత—అక్కటా రామా, రామా.

హను— వనమునంతయు వెదకితిని కానిసీతాదేవియెందును కాన్పించుటలేదు. యింక వెదకవలసినది యీప్రాంతముమాత్రమే. (అని నలుమూలలపరికించి ఆశ్చర్యమున) అదిగో అందొక కాంత. మలినవస్త్రముగట్టి పాంసుపరిమార్జిత సల్లలితాంగయష్టితో గళవళమందుచు వదనసిరోరుహము నిట్టూర్పుగాడ్పులు వాడచేయ, పరితాపమొందుచు నుపవాసంబులకడు డస్సి, కడువంతలంబడి, దిక్కుమాలి, నేత్రాంతంబులనుండినశ్రువుల గారనేడ్చుచు, పూర్ణచంద్రునిబోలె జగతికమితసంతోషకారిణియై, అనిలనిహతవల్లికకైవడినడలుచు, భుజంగసతిభంగి నూర్పులు పుచ్చుచున్నది. యీలంకలో నిట్టిదుస్థితి యందుండుకాంతయెవ్వరైయుండు. మాతల్లిజానకి కాదుగదా! (ముందునకుపరాక్రమించి ఆశ్చర్యముతో) శ్రీరామచంద్రుడు జానకకు యేయేసొమ్ములుమేనగలవనిచెప్పెనో, ఆయాసొమ్ములు యీమెయందు గాన్పించుచున్నవి. రాఘవుడుచెప్పినటుల యీరాజానవకు, కర్ణవేష్టణయుగళంబును, చారుమణి చిత్రహస్తభూషణంబులుంగలవు. మరియు,

తే॥ భూమిపై బారవైచిన రామపత్ని
భూషణంబులే కనకాంగి భూషణములు
పొలుపుమీరంగ నొకమేని భూషణంబు
లరయ రెంటికిని భేదమింతైన లేదు॥

మరియును,

తే॥ భూమిపుత్రిక యేనాడు భూషణములు
పుడమిపై వైచె నాయా విభూషణములు
తత్తదుచితాంగములయందుఁ దప్పకనయ్యె
నరసిజూడంగ నిప్పుడీ యబ్జముఖికి।

కావున, యీయమ రామపత్నియే?

సీత—హా రామ, సుగుణధామ, మన్మనఃకామా.

హను—హా! ధన్యుడను, ధన్యుడను. ధన్యుడను. గంటిని - మామాతను - సకలలోకప్రూతను - దివ్యచారిత్రను - శ్రీరామప్రియసతి గంటిని. మనగంటిని.

చ॥ చతురత దక్కి భీషణకుజగ్రహపీడితయైన రోహిణీ
సతిక్రియ బొల్పు దక్కి యనిశంబె దగుందుచు, నేకవస్త్రయై
హితులను బంధువర్గముల నెప్పుడుగానక ఘోరరాక్షసీ
ప్రతతులఁ జూచుచుం గలఁక బొందుచుఁ జాలవిచారమొందెడిన్॥

సుగుణమండలుండగు లక్ష్మణునకు మాన్యయు, లోకైకరాముండగు శ్రీరామభద్రునకుఁ గూర్చు భార్యయు. భూమిజయునగు సీతయా - యిట్టిదుఃఖంబు నొందవలసెనా? అక్కటా! కాలంబెంత ఘనులకైనను దురతిక్రమణంబు. పతివ్రతా ధర్మయుక్తయై లోకమాతయగు రమాదేవివలెనొప్పుచు. యీ త్రిలోకసుందరి రాముని భాగ్యవశంబున జీవించియున్నది.

సీ॥ యీకాంతకై గాదె యినకులాధీశుండు
ఘనరూపుడగు విరాధుని వధించె
నీయింతికై కాదె కోయించె రాక్షసి
కర్ణనాసికము లక్ష్మణునిచేత
నీకాంతకై కాదె వీఁకతో రావణావ్రితము
గబంధునిఁ బట్టి బంపె

నీ లేమ కైగాదె లీలతో బదునాల్గు
వేలరాక్షసుల వావిరి వధించె

తే॥ శివుని జయనేత్రి కై కాదె యోజమరసి
ఖరుని, త్రిశిరుని, దూషణుని కలన దునిమె
మఱియు నీ రామ కైగాదె, మారవరేణ్య
ఘోరరూపుని వాలిని గూల్చివైచె॥

భానుజుడు పర్లభమగు ప్లవగ రాజ్యము నొందుటయు, నేనీయుదధి దాటి వచ్చుటయు, నీ సాధ్వీమణి కొఱకే గదా! ఈ సతీమణి కొఱకు ప్లవగ రాజ్యమే కాదు, ముల్లోకముల తిలకింపదగా చేసినను యుక్తమని నేనెంతును. అహా, ఉత్తమసాధ్వి. భర్త స్నేహబలమునను నిడుములపలపక సకలసుఖంబులవిడిచి జనశూన్యములగు ఘోరాటవి కరుదెంచి ఫలమూలముల నాకలి బాధల బాపుకొనుచు, విభుని పరిచర్యల వేడ్కజేయుచు, ఇంటిలో నుండుకైనది స్త్రీలనొందుచుండు యీ సాధ్వీ తిలకము నొంటి దుఃఖించుచున్నది. బాంధవుల బాసియును భోగసంపదల బాసియును, రాముడరుదెంచి తనను ర్వారి శౌర్యవిభవ మున గొనిపోవునను నాసనున్నది. అయ్యో పుష్పభూజములజూడదు. మనోహరవిచిత్ర శాలలంగనదు. రమణీయ సరోవరములం దిలకింపదు. ఆహారమంబును తనకన్నులయెదుట వేలుచుండు శ్రీరామచంద్రుని రూపము నేగనుగొనుచుండు. యోన జేసి సుఖభోగములకు నసువగు నీ సాధ్వి దుఃఖంబున కుందుచుండు నే యిచ్చట నిలచియుండజాల. శ్రీరాముని వార్త నతిశీఘ్రముననివినిపించెద (అనిముందునకు పరిక్రమించి) ఆ! రాక్షసస్త్రీలు మేల్కనియున్నవారు. యిది సమయము గాదు. యేల త్వరపడవలెను. వారునిదురించువఱకును నేనిచట నే యుండ నీరితెరంగెరుంగెద గాక. (అని మీదకు జూచి) అహగా,

తే॥ గగనమను హ్వారె నీలోదకంబుకరచె
దారకాపక్రికరంబులు కైరవముల
పగిది విలసిల్ల జంద్రుండు భాసమాను
డగుచు హంస విధంబున నలరెచదిగో

రుననున్న వెన్నెల వెలుంగున జూచెదరుగాన నేను వృక్షము నధిరోహించి పర్ణంబులచాటున డాగియుండెద గాక (అనివృక్షము నధిరోహించును)

ప.
రా. } అగ గోచంద్రోదయమయినది, యేమనియెదవు. చెప్పుము
స్త్రీ.

రావణ — చెప్పుచున్న నిన్ను బ్రతుకనీయను.

(ప్రవేశము రావణుని కొంతమంది పరిచారికలతో)

సీత — అక్కటా, ఆదురాత్ముడు వచ్చుచున్నాడు (అనితల వెండ్రుకలచే శరీరమును గప్పుకొని కూర్చుండును)

రావ —

చ॥ వనరుహనేత్రి నన్ను గని వారక భీతిం గుచోదరంబు నీ
యనువున దాఁపనేల? క్రియ మీరఁగ నా పన మొప్పు సన్నుఁగ
న్గొని వెలయింపవేటికి? మనోహర రూపిణి తైన నిన్ను నె
వ్వానిమనంగొంచు నాహా బహుమాన పురస్సర [illegible]॥

మానవులైనను, దానవులైనను, [illegible] నన్ను [illegible] గినదే గదా! యిట్టిలోకైకపరాక్రమవంతుడైన నన్ను [illegible] వేల. [illegible] భామలం గూడుట పాపముని గాదా అని [illegible]. [illegible] మగుయవ్వనము [illegible] వెనుక [illegible]. [illegible] శ్యామలివగు నిన్ను జూచి [illegible]. [illegible]! నీవు [illegible] నా మోహాలు [illegible]. నీవు [illegible] వయి నన్నేలుకొనుము.

సీత (తెప్పరిల్లి) శ్రీరామ, శ్రీరామ.

రావణు — [illegible] గెలచిన [illegible] నా చేనాడు [illegible] నీకొరకై [illegible] నైకొమ్ము. [illegible]! నీ జనకుని [illegible] నీవు [illegible] ము. నన్ను [illegible] నవదీర్ఘ [illegible] నిన్ను [illegible] కలుగ [illegible] నాచేపట్టుము [illegible]! [illegible] గంధమాల్యాను [illegible] అనుపమభోగభాగ్యము [illegible] నైన నన్ను గైకొనక, సమస్తసంపదలను గోలుపోయి తాపసవేష [illegible] కాలపురుషనాపలగ్న [illegible] నవ్వుచున్న, [illegible] రామునకు [illegible] ఆరాముడు [illegible] యుండడు.

సీత — [illegible] శపించుగాక. ఓ వేల్పులారా! నా నాథునకు [illegible] గలుగకుండుగాక. హా రామచంద్రా!

రావణు — ఒకవేళ బ్రతికియుండునను కొమ్ము. జలనిధి [illegible]

ప్రాజిళయించి నిన్నెట్లుగొనిపోగలడు. గానరామునిపైయాస విడచినన్నుఁగైకొను ము నీయందుబద్ధానురాగఁబుగలదు.

తే॥ అతివక్ర్రశవచ్ము నకలం కృతాంగినయ్యు
మలినసంవీతవయ్యు నామదికి వేడ్క
గడలకొన జేసె నీవు నిన్ననిస్వభార్య
లందునరక్తి విడచితి నిందువదనా॥

సీత—(తృణఁబద్ధమువైచి,) ఓరీ అధమాధమా!

గీ పుడమిలోసత్కులంబున బుట్టిసత్కు
లంబుసొచ్చి రాముసకరంబు ధర్మ
పత్నినైసాధ్వి యనబెంపువడసియిట్టి
నీచకార్యంబు గావింపనేర్తునటరా॥

దురాత్మా! పతివ్రతనైన నేనునీపుయుక్తనుగాను. బుద్ధిగలిగిచరింపుము. నీవుచాప ల్యంబునఅన్యకాంతలపొందు గోరకుము. నీసతినీకెట్టురక్షితయో అన్యులకును వా రి భార్యలు అట్లురక్ష్యలు, నన్ను నీవుపమిగాగైకొని స్వదారలయందుసంతుష్టుండ వుగమ్ము.

రావ—రమణీమణీ! పట్టికిట్లు ఆలపించి నన్ను వేధించెదవు. నీవిట్లి డుమలబడియెదవు.

(18)

క॥ బాలామణినన్నగైకొని
వాలాయము సకలసౌఖ్యవైభవయుతమై
యీలంకను నీసంపద
యీలోకములీ సమస్తమీ వేలుమికస్

మనమున నొందుదలంపనుము. నను పేర్మినుచే భజించితివేని నాసోదరులనవరతము నిన్ను భక్తిచే భజించెదరు. ధనమునను, బలమునను, విక్రమమునను, తపమునను, తే జమునను, యశంబునను, నీవుగోరిన యాపేదరాముడు నాకెనగాడు. . గానవాని పై యాసవిడచి, కుసుమితరుజాలసమన్వితంబులును, భ్రమరగీతసన్నాదితంబులు ను, రమణీయలతాసంకులంబును నగు సముద్రప్రాంతకాంతారంబుల నన్నుంగూడి క్రీడావినోదంబుల విహరింపుము.

సీత—ఛీ, ఛీ, దురాత్మా! యీలంకాపట్టణంబున బుధులులేరో, పుండి

నను నీవు వారలంతేరవో. కాక సాధువాక్యములచే కొననొల్లవో? నీచే నిశాటకులంబు నిర్మూలంబగును.

గీ॥ రామలక్ష్మణలక్షణభీమవేగ
కంకపత్రశరంబీ లంకమీద
కాలపన్నగములలీల దాఁకి రాత్రి
చరుల దునుమాడి నిరవకాశముగ జేయు॥

వైనతేయుండు విషధరంబుల నిర్జించి యమృతభాండము గొనిపోవుచందంబున ప్రబలుఁడగు రామగరుడుండు రాక్షసేంద్ర దారుణసర్పకుల నిర్జించి నన్ను వేగముగ గొనిపోవును. జనస్థానవాసులగు రాక్షసులందరు రామసాయకనిహతులగుట నెఱుంగవా?

రావ — బోటీ! నన్నెవ్వనిగా తలంచుచున్నావు? రావణనామము కర్ణపుటంబులంబడినంతనే సంచలించని వీరుడెవ్వడు. నా పేరు వినినంతనే చతుర్దశభువనంబులు నదేప్రళయమని గడగడ వణకుచుండును. అట్టి నన్ను తినుటకు లేక దుంపలు తినుచున్న అడవుల కాపురముండు పేదమానవుఁడగు రాముఁడా నన్ను జయించును. కావున, అట్టిసందియంబు నీమనమున విడుకొనుము. రాముడే కాడు, మూడులోకములవారును నేకమైవచ్చినను నన్ను జయింపజాలరు. జయింపజాలరు. జయింపజాలరు,

సీత — రామలక్ష్మణులు దూరమునకేగినవేళ, నీవు నను మ్రుచ్చిలి దెచ్చితివి. భయంకరపుండరీకములమ్రోల శ్వానంబు నిలువలేనిపగిది నా దాశరథుల మ్రోల నీవు ధైర్యంబున నిలువలేవు. నీవనిమిషలోకమునకేగినను, పాతాళమునకు జనినను రామచంద్రుడు నిన్ను విడువడు.

రావ — తన్వీ!

ఉ॥ వారిజగంధులెంత మగవారలఁ దూరిన ముఖ్యకామితేప
గోరిక యుండువారలై కోపము బూనరు గాన నెట్టినీ
యూరక మెత్తి మ్రోలనను నెంతదురుక్తుల దూలనాడినన్
సారసనేత్రి నేనలుక సమ్మతితోఁ గనుగూడువాడనై।

కాంతా! నీమీద నాకమితప్రేమ మనల్పదరము కాకున్నది,

సీత — దానవాధమా! అమితప్రతాపుడైన రఘూత్తముని ప్రియపత్నినైన నన్నిట్లుబలికిన నీవు నా నాథుని కరవాలముచే కండకండలుగ గోయబడెదవు. నా విభుండైన రాముని చక్షుస్పర్ధంబున బడితివేని నీవు జీవించుటకల్ల. నా మాటలు నమ్ముము.

సీ॥ పంక్తికంధర రాక్షసాధీశ్వరాళి
నిండ దీపకైవడి నేఁడు ముందు
దశకంఠ రాక్షసాధి ధానపంచాస్యంబు
నిను గజేంద్రంబు భంగించు నిమిత్తమైచు
రాక్షసాధమ రఘురాము తార్క్ష్యుఁడు
కొండవైఖరి నిన్నుఁ గూల్చునైచు
రావణీరామాఖ్య వాజీశబంధుండు
మంచుకైవడి నిను మాయఁజేయు

గీ॥ దైవతవిరోధి రాఘవ తార్క్ష్యవిభుఁడు
సర్పము నుబోలె నిన్ను గజంపినైచు
నెవరి చిన్న నెఱుంగక యింతిలోన
యడచిపడనేల నీవు దుష్టాసురేంద్ర॥

రావ — ఏమీ గర్వము.

క॥ కావరమున నిట్లాడం
గావచ్చునె యోశిపాడి గలిగిన నీకు
నీవన్నమాటలకు నిప్పుడే
వనితాఘోరవధము యుక్తమగునిటస్॥

(అని కత్తి దూసి నరుకబోవును)

హను — ఆ-ఆ- నతుఁడగోవనా, ... కీరావణా! అ! ... తగదు. ... రామాజ్ఞలేదు.

రా॥ స్త్రీ — రాక్షసేశ్వరా! ... వివర్ణయైన ననుకూలయై నను నీవెంతొక మోహమేటికి, నీయందు ప్రేమగల ననుఁగూడి సుఖింపుము. నిన్నుఁబొంది యుత్తమంబులగు ధనదివ్యభోగముల ననుభవించు భాగ్య మీమానుజకాంతకు బ్రహ్మ యొసంగలేదు. ప్రతికూలయగు యువతిని గోరినవానికి శ్రమంబుగాని సుఖంబులేదు.

రావ — ఓకాంతా నీవనినమాట సమంజసమే. సీతా! అపగతసామ్రాజ్యుండై యన్యాయంబున వనంబునకుం జనుదెంచి దారిద్ర్యంబున నవయుచున్న హీనమానవుని బెద్దచేసుకొని సర్వసంపత్సమృద్ధియుక్తుండనైన నన్ను నవమానించితివి. సూర్యం

డు నిజతేజంబున సంధ్యంబోలె నిన్ను నాశమొందించెద నీ . . దుమాసములు గడచిపోవంగనే, యీ రెండుమాసములలో నన్నొల్లవేని నీచావునిశ్చయము. బాగుగా నాలోచించుకొనుము వేనేగెద. (నిష్క్రమించును)

హను — నీచావునిశ్చయము

1 రా॥ స్త్రీ — తలలుపదిగలవాడు. పౌలస్త్యమనుమడు - రాక్షసనాథుడు - నిన్నుకోరంగ నంగీకరింపవేల?

2 రా॥ స్త్రీ — సృష్టికర్తయగు బ్రహ్మకు మానసపుత్రుడై పులస్త్యుడు జనించె. వానికి విశ్రవసుడు జనించె ఆతనికి పంక్తిముఖుడుదయించె. సాక్షాద్బ్రహ్మయగు నీరావణుడు నీకు భర్త గాదగడా?

3 రా॥ స్త్రీ॥ ఏమోసామమున నెంత జెప్పినను దానవేశ్వరు నొల్లవుగదా. ఇప్పుడు నిన్నుబట్టి మేమందరము మ్రింగకమానము.

ప్రవేశము – త్రిజట.

త్రిజ — ఓకాంతలారా! శ్రీరామునకు విజయమును రావణునకు జేటుగలుగు నొకకలనుగంటిని. శ్వేతమాల్యవస్త్రాదులం దాల్చి అలంకృతహంససహస్రసమేతనిర్మలశిబికారూఢుడై రాముడు లక్ష్మణునితోగూడి గగనంబున నీపురంబున కరుదెంచినట్లును, హరితాంబరధారిణియై యాభరణజవిమలపరిభాసితయై సాగరపరివేష్టితపాండురగిరిపై వసించియున్నట్లును, రాముడైరావతారూఢుడై యరుదెంచి యాశ్వేతశిఖరంపై నీజానకిని పరిగ్రహించినట్లును, దనుజులనువధించి పదపడి జానకీలక్ష్మణసమేతుండుగ మహోన్నతంబుగ బుష్పకంబెక్కి యుత్తరదిశకేగినట్లును బొడగంటిని. గాన రామునకు విజయంబు ధ్రువంబు. రావణుండు రక్తమాల్యాంబరధరుండై - తైలసిక్తశరీరుండై - మద్యపానమత్తుండై - పుష్పకంబునుండి జంచాలపటలంబునంబడినట్లును, రావణుని కంఠమున పాశంబుదగిల్చి దక్షిణాభిముఖంబుగనీడ్చుకొని కాళియు, గర్దమలిప్తాంగియు, రక్తాంబరధారియునైనయొక్క వనిత, జనుచునుండునట్లును బొడగంటిని. మిగిలినవారెల్లరును తైలంబున మునింగి తేలుచున్నట్లును గంటిని. గాన రాక్షసులకపజయంబు సిద్ధంబుగావున మనము జానకదేవిని సగౌరవంబుగ జూడవలెను

హను — ఎవ్వరేమి? రామపక్షపాతి.

1 రా॥ స్త్రీ — ఓ చాలుచాలు నీమాటలు. నోరుమూయుము.

2 రా॥ స్త్రీ — స్వప్నంబులు నిజంబగుట సందియము లేదు.

సీత — అక్కటా! ఈరాక్షసచానలు త్రిజటబలుకులను విశ్వసింపకున్నారు. మారామునకు జయముకలుగునని త్రిజటచెప్పినంతనే నామనము మహానందపారవశ్యమునొందినది. అయ్యో! నాకెప్పటికీయడవియాస? ఇంక నేనా! రాముని

పజ్జవసించుపాటి యదృష్టముచేసికొనినదానను. ఈరావణుఁడు నన్నింక రెండుమాసములలో నంతమొందించును. ఇది నిజము. ఆజగదేకవీరున కీవార్త యెట్లు తెలియును. తెలిసినచో రెక్కలుగట్టుకొని యీలంకపైవ్రాలి రావణునికంఠములు పటపటగోయఁడా! ఖండింపఁడా! అయ్యో! దైవమా! శ్రీరామా.

శా॥ హా రాజోత్తమ! హా కృపాజలనిధీ! హా పూర్ణచంద్రాననా!
హా రాజీవదళాక్ష! హా గుణమణీ! హా రామ! హా సత్యవా
దా! రా! నన్ జెరఁదెచ్చి పాపరతుఁడీ దైత్యేంద్రుఁడీలంకలో
ఘోరంబ్రిక్కియఁ జంపఁబూని నను వేగొంపోగదే సత్యవాక్॥

వేనిచ్చోట భవత్పాదాంబుజయుగళసేవ నొనర్చుకొనుచు, నీనామసంస్మరణమొనర్చుకొనుచు నిన్నే మనంబున భావించుకొనుచు, రాక్షసస్త్రీపరివృతనై, భవద్విరహసంతాపాగ్ని సంతప్తనై యనతికాలంబున ప్రాణంబులు బరిత్యజించెదను. లేక,

ఉ॥ గరళముఁ గ్రోలియైన, బటు ఖడ్గమునం దల ద్రెంచియైన, స
త్వరముగఁ జత్తునన్న విషదాతయు దారుణఖడ్గదాతయున్
దొరకఁ డొకానొకండయిన దుష్టనిశాచరు నాజ్ఞ; వేణిచే
నురిఁగొని చత్తునిప్పటికి నొండుసుయుక్తియు లేదు చూడఁగన్॥

ఛీ-ఛీ- నావంటి నికృష్టురాలింకొకతె యీలోకమునలేదు. లేదు ఇంక నీజీవనములు చిక్కవట్టైన ఫలము శూన్యము. నాకేశపాశముచే కంఠమున నురివోసికొని ప్రాణములు పరిత్యజించెదను. రామా! శ్రీరామా! గుణధామ- నాకడసారి నమస్కారములివియె. గైకొనుము. (అని యురిపోసికొనపోవుచుండును.)

హను—(తనలో) ఇప్పుడు చేయవలసినదేమున్నదిసి నేను తటాలున నేగుదునా? నావానరరూపమునుజూచి భీతిలి మరణించునేమో? అయినను నీమార్గమున ననరింతును.

సీ॥ దశరథుండను నొక్క ధరణీశతిలకుండు
కలఁడు మహాత్ముఁడు కల్మషుండు

సీత—ఏమది?

హను- వరరథకుంజర వాజిమంతుఁడు పుణ్య
శీలుండు బుధుఁడు విశాలయశుఁడు

సీత—అఁ!

హను- తపము పెంపున మహాతాపసతుల్యుండు
రాజమహర్షి ముఖ్యుడు రాజసుతుండు
చక్రవర్త్యన్వయజాతుండు పార్థివ
వ్యంజనోపేతుండ వార్యశౌర్యుం
గీ॥ దశరథుండు తండ్రి యిక్ష్వాకుకులవరుండు
లక్ష్మివర్ధనుఁడాదిత్యరాజసముఁడు
భువనవిశ్రుతైశ్వర్య సంపూర్ణుఁ డఖిల
భూతహితకరుఁడాశ్రితపోషణుండు॥

సీత—ఎవ్వరది?

హను—మరియును.

ఉ॥ ఆమనుజేంద్రచంద్రునకు నగ్రసుతుండలరారు తాపస
త్రాముఁడు రూపసంపదభిరాముఁడు సంగరనిర్జితాహిత
స్తోముఁడు పుణ్యనాముఁడతి సుచరితకాముఁడు నీలనీరద
శ్యాముఁడు రాముఁడంచిత విశాలమహాసుగుణైకధాముఁడై॥

ఆరాముఁడు పితృవాక్యానుసారముగ దండకాటవుల కరుదెంచెను. జనస్థానమునందలి రక్కసుల బెక్కుమందిం జంపె. మాయాకురంగంబగు మారీచుని మడియించెను. రావణునిచేత తనభార్యయగు జానకి హరింపఁబడుటచే తమ్మునితో విచారించుచు ఋశ్యమూకశిఖరంబున కరుదెంచి సుగ్రీవునితో సఖ్యమొనర్చి వాలినివధించి సీతాన్వేషణమునకై నలుదిక్కులకును వానరమూకలం బంపెను. వారాయమునిశ్రద్ధతో వెదకుచున్నారు. వారలలో నేనీకడ కరుదెంచి సంపాతివచనంబుల ననుసరించి శతయోజనాయతమగు జలనిధిం దాటి యీపురంబున కరుదెంచి పురినంతయు వెదకి దశకంఠుని నిలయమరసి యిటనీ యశోకవృక్షముక్రింద శ్రీరామచంద్రునివలన వినినవర్ణనమును, గాంతియు, రూపవైభవమునుగల యీసాధ్వీమణిం జూచితిని ధన్యుఁడనైతిని

సీత—ఆహా! ఏపుణ్యాత్ముఁడో కన్నులకుఁగాన్పింపక శ్రవణపేశలముగ నా నాథుని వృత్తాంతమును వినిపించినాఁడు (అని మీదకు చూచి) అం- అం- అక్కటకటా ఘోరవానరరూపమదేటికి నాకుంగోచరించె. యెట్టిదుస్స్వప్నము! అయ్యో యింకేమిచేటు రానున్నదో కదా! హా రామా! హా లక్ష్మణా! (అని మూర్ఛపోవును.)

హను—అయ్యో! మాతల్లి మూర్ఛిల్లెను. ఇంక నేనేమి చేయుదును.

సీత(లేచి)

మ॥ కలయో, చైత్ర విభ్రాంతియో, హృదయ వైకల్యమో, విక్రమో
త్తో యున్నారి యున్నదాననో, ఘటీస్వప్నమో, కానో, కే
వల భ్రాంతిన్ బ్లుగుడు నా నవిభుని స్వప్నంబు నన్ సీ సము
జ్జ్వలత యుండుట కేమి హేతువో, మహాశ్చర్యంబు చింతింపగన్

అక్కటా ఈ క్రూరదానవుడు నన్నుబ్రుచ్చిలి తెచ్చిననాటనుండియును, రాముని బాసి సతతంబున శోకము పొంది కంటికి నిద్రగానక నహోరంబును గుందుచుండు నాకెట్లు స్వప్నము కలిగెను. నిద్రలేనికల గాదుకదా?

సీ॥ ఉండాననెప్పుడు సౌందర్యనిధియైన
కువలయేశుని పాదు గోరుచుండు
పలుకులనెప్పుడు భానువంశాబ్ధి
చంద్రునినామంబు సంస్మరింతు
కన్నులనెప్పుడు కాకుత్స్థతిలకుని
సుందరరూపంబు జూడఁదలతు
వీనులనెప్పుడు వీరసమ్మతుఁడైన
విభునిమంగళకథల్ వినదలంతు

తే॥ నన్యమేమియెరుంగక యనవరతము
తన్మనస్కప్రచిత్తనై తనరుచుందు
కాంతుని శుభస్వరూపంబు గానబడక
భయదమగు నీరూపమేల జూపట్టెనొకొ॥

హాహా—(నటించి) ఈయమకిప్పుడు నారూపమున జూపదగిన తరుణము,
(అని చెట్టు దిగి నమస్కరించి)

ఉ॥ నీరజనేత్రి! యేపలికి నీవిటు మాసినచీరఁదాల్చి నేఁ
డూరక పద్మపత్రములనుండెడి దొరలుసుజలంబులట్లు శో
కారుణనేత్రములందు నశ్రులు కాల్వలుగట్టి పాఱగా
ధీరత దక్కి దైన్యమున దిక్కఁగి యేడ్చెదవేల చెప్పుమా॥

నీవు విష్ణుపత్నివో? పన్నగకాంతవో? గరుడభామినివో? సిద్ధకన్యవో? కిన్నరకామినిమణివో? ఖేచరతన్వివో? సాధ్యయోషవో? యక్షాంగనవో! నాపైనిగరు

జెంచి యెఱింగింపుము. పుణ్యాతిశయమున నేలోకంబుననుండి యీలోకంబున కవ తరించితివి? నీతలిదండ్రులెవ్వరు? నీపాణిగ్రహణుండే పుణ్యాత్ముడు. మానినీ! నీమంగళరూపమును, నీచిహ్నములను జూడ మానవనాథశేఖరు భామినివైనటుల గాన్పించుచున్నది. జనస్థానమునందు రావణునిచే నపహరింపఁబడిన యాజానకీదేవివా? తల్లీ! నీ తెఱంగు నాకెఱింగింపుము.

సీత—అక్కటా! (అని యూరకొనును.)

హను—అమ్మా!

క॥ అతిమానుష మగు రూపము
వితతోజ్జ్వలరూప వేషము కడు నీ
నతియుం జూడఁగ గనులా
యతనేత్రా! రామునిమహిషివగుదు నిజముగాన్॥

అమ్మా! నీచందము నిజముగ నెఱింగింపుము. దాచకుము.

సీత—ఆర్యా రామభక్తుడా!

చ॥ అనుపమకీర్తియౌ దశరథావనినాథుని పుత్రకోత్తమున్
జనకునికూతురన్ విమల సద్గుణహారకిరీటభూషణో
ద్భవమణిమాలికాంచిత విభాసితపాదసరోజ ...గా
మన్నృపతికేను భార్య సిలమైనలియుంపుదు నన్నుపద్రిజుల్॥

హను—తల్లీ! నీ తెఱంగు నెఱింగితిని

ఉ॥ తల్లిరో సాంగవేద పఠను రామునిపుత్త్రుము ...
వల్లభుఁడైన ... ప్రవరాబున సేయ ... దినుస్నవాఁ
డల్లన నన్నునీకడకు ... సిగ్గుని ...
తెల్లముగాఁగ నీకడకు ధీరతవారిధి దాటివచ్చితిన్॥

రాముడు నీతోఁ దనకుశలము చెప్పుమనియె. లక్ష్మణుండు భక్తితో నమస్కరించి తనకుశలమును చెప్పుమనియె

సీత—ఆహా! మహానందము - మహానందము. నేఁడుకదా శ్రీరామానందకరము లగు వాక్యములు వినఁగలిగితిని ధన్యురాలను - ధన్యురాలను.

హను—సాధ్వీమణీ! నీనాథుండు శీఘ్రమునరాఁగలఁడు. నీవు సుఖంబుననుండెదవు. నీకు శుభంబగును. (అని దగ్గరగపోవును.)

సీత—(తనలో) దగ్గరగవచ్చుచున్నాఁడే? వీఁడు రామదూతయేనా? ఒక్కఁ వానరుఁ డిచటికి రాఁగలఁడా? వానరు డెక్కడ మనుజేశ్వరుఁ డెక్కడ? వీని నాకడకంపు టెక్కడ? వీఁడు రామదూత కాఁడు నిజశరీరమును మాని పరివ్రాజక రూపధారియై కాననమున నన్నుఁ గ్రసించిన యారావణుఁడే మరల యీరూపమున వచ్చినవాఁడు. అక్కటా! నేనాలోచింపక నిదివరకు సంభాషించితినే, యెంత వెఱ్ఱినైతి ?

హను—(సీతయను సమీపించుచుండును)

సీత—రావణా! నీవు మాయావిగనుకచే మాయావానరరూపమున నను ధర్షింపఁజేయుటకై యిటకు వచ్చితివి. నీకిది శుభకారి కాదు.

క॥ అసనోపవాస కృశనై
ఘనతరశోకాగ్నిచేతఁ గ్రాగెడు నన్నే
పను బాధపెట్ట నిక్కర సీ
లో నీవు నేచెదవు దీన నశుభము కల్గున్॥

హను—ఓ మా జానకీ! నేను కపిరాజ్యాధిపుఁడగు సుగ్రీవునకు సఖుఁడను. వాయుసుతుఁడను, వానరుఁడను, హనుమంతాఖ్యుఁడను. ఈజలరాశిని దాటి లోకసుందరి నిన్ను వెదకఁగ వచ్చితిని. నేను నిజమును చెప్పుచున్నాను. నేనసురుఁడను కాను. నీనాథుఁడు సమానసుందరుఁడగు శ్రీరామునకు కింకరుఁడను. ఆతనియానతిచే నిన్ను వెదకవచ్చినవాఁడను. నీమనంబునఁగల శంకఁబరిత్యజింపుము. విచారమును వీడుము.

సీత—ఓయీ! నీ వెన్ని చెప్పినను నిన్ను నమ్మఁజాలను. నరులకును వానరులకును సఖిత్వ మెట్లు కలిగెను? శ్రీరామచంద్రుని దివ్యకల్యాణమహిమంబు లెట్టివి? గుర్తించి రామలక్ష్మణుల యందచందములును విక్రమక్రమమును శరీరవర్ణములును మొదలగు చిహ్నములను చెప్పితివేని నిన్ను నమ్మెదను.

హను—మహాభాగ్యను. ఈమూలముననైన నా మహానుభావుని కీర్తించు ప్రాప్తి కలిగెను. ధన్యుఁడను-ధన్యుఁడను. దేవీ! మత్కృతంబునందు మనంబున బొడమిన సందియంబు పాయుటకు మద్భాగ్యవిశేషంబున రామలక్ష్మణుల సర్వావయవసన్నివేశం బెట్టిదని యడిగితివి. దీనంగొఱఁత లేదు. అత్యంతసవిస్తరంబుగా వర్ణించెద, దత్తావధానవై వినుము.

ఉ॥ శ్రీరాముఁడు రూపవంతుఁడు, సమస్తప్రాణిసంరక్షణో
ద్యల్లీలాచణుఁడు, దానకరుణాదాక్షిణ్యసంపన్నుఁడు,
త్ఫుల్లాంభోరుహపత్రనేత్రుఁడు, జగత్పూజ్యుండు, త్రైలోక్యసం
పల్లాభానుభవైకదక్షుఁడు, జగత్ప్రఖ్యాతశౌర్యుండిలన్॥

తేజమున సూర్యసన్నిభుఁడు - బుద్ధిచే బృహస్పతిసమానుఁడు - ఓర్పుచే భూమిసన్నిభుఁడు-కీర్తిచే దివస్పతికెనయైనవాఁడు- శౌర్యమున చక్రితుల్యుఁడు-నీలేందీవరవర్ణుఁడు తల్లీ! సకలశుభలక్షణలక్షితుఁడు- సౌమిత్రియన్నివిధంబులచేత నన్నకెనయైనవాఁడు- సువర్ణచ్ఛాయచే నలరారు దేహచ్ఛాయగలవాఁడు- రామభద్రుఁడు. అన్నదమ్ములిరువురును కాననమార్గమున నిన్ను వెదకుచు ఋష్యమూకశైలప్రాంతకాంతారముల నిన్ను వెదకుచు దుఃఖించుచుండ భ్రాతృనిరస్తుఁడైన సుగ్రీవుండను వానరుఁడు ధనుర్ధరులగు రామలక్ష్మణులం జూచి వాలిపంపున నన్ను హింసింపవచ్చినవారని తలంచి భయకంపితుండై నేరక్కొండశిఖరంబునకుఁ బని వారివృత్తాంతంబు నెఱింగిరమ్మని నన్నంపె. నేనొక భిక్షురూపమును స్వీకరించి వారిచెంతఁ జని వారిని సుగ్రీవునికడకుం దోడ్కొనిపోయితిని. పిదప వారు పరస్పరంబు అంపలిపోసి యొండొరులకు సహాయమాచరించుటకై ప్రమాణపూర్వకముగ స్నేహము సేసుకొనిరి. తరువాత వాలినివధించి కిష్కింధరాజ్యమును సుగ్రీవునకు శ్రీరామభద్రుండొసంగె. తదనంతరమున సుగ్రీవునాడు నీవు రావణాపహృతవై గగనంబున నేగుచు చేలచెరంగున వైచిన నీయాభరణంబులు మాకులభించుటంజేసి యవి రామునకుం జూపితిమి. వానినిఁ జూచినతోడనే

సీత — అయ్యో! ఈనిర్భాగ్యురాలివలన నార్యపుత్రుఁడెట్టికష్టమునొందెను.

హను — పరితపించి నిన్నన్వేషించుటకుగా వానరుల నఖిలదిక్కులకంపెను. నాయందు రామునకుం గల విశ్వాసము కరుణగలుగుటచే యాతనిపేరులనున్న నామాంకితమగు నంగుళీయకము నానవాలుగ నాచేతికొసఁగె. దీనిని గైకొనుము. (అని ముద్రికనిచ్చును.)

సీత — హా రామభద్రా! (కొంతవడి మూర్ఛితయైయుండి) హా శ్రీరామాంగుళీయకమా! నీదర్శనభాగ్యమెన్నిదినములకు లభించినది? ఆమహనీయుని వ్రేలునుండి నాతనువునకెంత సౌఖ్యమునొసఁగుచుంటివి?

హను - అమ్మా! శాంతింపుము. రాముఁడు శీఘ్రముగ వచ్చి నిన్నానందింపచేయును.

సీ —

శా॥ అన్నా! రాముఁడు భక్తవత్సలుఁడు సువ్యక్తప్రతాపుఁడు తా
నన్నుం గానక దుఃఖశోకముల సంతాపించుచుండెన్ప్రియా
సన్నుండై రఘునందనుండు ధృతిఁ దెల్పన్ మాల్యవంతంబుపై
నున్నాఁడా కుశలంబుతోడ ననుజన్మోపేతుఁడై మారుతీ.

నామీఁద దయకలుగునా? దశకంఠుని కంఠములు ఖండింపజాలునా? నన్నీకష్టదశ [illegible] మ చేవలంచునా? నన్నుం బేర్కొనునా? నానామోపగుబకు నిన్నెప్పుడో రఘు

త్నముఁ జేయున్నాడు? ఉత్తమక్షత్రియధర్మయోగమరయఁడా? ధాత్రీశుఁడై కార్యముల యందాశక్తి లేకయో, డెనాయేమి? ఈదుఃఖవారాశివలన నన్నుద్ధరింపఁదలంచునా?

హను—తల్లీ! విచారంబునొందకుము.

ఉ॥ ఒచ్చెముగల్గి రామవిభుఁడొందుదలంచినఁవాఁడుఁగాఁడు నీ
విచ్చటనుంటఁదా నెఱుఁగఁ డిన్నిదినంబులు నాకొసర్చె నే
నిచ్చుగనేగి నీదు విధమంతయుఁ జెప్పినఁ దిక్షణంబ దా
వచ్చునసేకవీర పరివారిత వానర సైన్యయుక్తుఁడై॥

సీతా! దనవాక్యములుగా జెప్పుమని నాతో రాముఁడనినవాక్యములు వినుము. (అని రాముఁడు తనతోననిన "నీవు బాసినదాది" అను సీసపద్యమును చదువును)

సీత—ఆహా సర్వేశ్వరా!

ఉ॥ ఎన్నఁడు దుఃఖమెట్టిదో యొకింతయెరుంగక భూరిభోగ సం
పన్నతనొప్పు రాముఁడసమానసుఖాస్పదుఁడ యొంటిఁజిక్కి యా
పన్నతనొంది మద్విరహ బంధురబాధకు నోర్చి కానలో
నిన్నిదినంబు లిట్లువసియించి తపించుచునుండనాయెగా॥

హను—అమ్మా! మీరొండొరులనతికాలమున గలిసికొని సుఖంబుందురు. వంతనొందకుము.

సీత—నీవువృక్షమునానున్నప్పుడు రావణుడు నాతోననినవిధ మెఱుంగుదువు కదా?

హను—అమ్మా! అట్లయినచో నీవు నావీపెక్కుదమ్మ సముద్రమును న వలీలదాటి రామునకిడనుంచెదను.

సీత—మారుతీ! నీతోనే సముద్రముపై నరుదెంచునప్పుడు వాయువేగమునదూలి సముద్రమునఁబడితినా? పెక్కుకష్టములు ప్రాప్తించును.

హను—తల్లీ జానకీ! నేను నీకసాయమునురాముఁడ దీసుకొనిపోయెదను నే నిప్పుడున్న చిన్నరూపమునుజూచి సంకోచించుచుంటివికాబోలును నానిజరూపమును చూడుము. (నిజరూపముచూపును.)

సీత—(హనుమంతునిగని) ఓ వానరోత్తమ! నీరూపంబును నీసత్వంబును, తెలిసికొంటిని యీభీకరరూపంబు నుపశమింపుము. చూడజాలకున్నాను.

హను—(యథారూపంబున నిలుచును.)

సీత—అన్నా మారుతీ! నీతో నేవచ్చుటతగదు. అనేకప్రతిబంధములున్నవి. గాన నామాటనాలించి రామునితో నావాక్యముగానిట్లనుము.

హను—మహాభాగ్యము.

సీత—ఇంకొక్క మాసంబు జీవంబు ధరించియుండెదను. అంతకు నీవు శత్రులం బరిమార్చి నన్నుఁ గొనిపోక యుపేక్షించితివేని ప్రాణంబులు విడిచెదను. నన్నుం గరుణింపుమని యనవరతము నిన్నే స్మరించుచు కాలముగడుపుచున్న సీతపలికె ననిపలుకుము. లక్ష్మణునితో నాతప్పులను మన్నింపుమంటిననుము నాచెరఁ బాపఁగోరితిననుము. నాపడుజన్నంబులం దెల్పుము. ఈచూడారత్నము నానవాలుగ నిమ్ము. (చూడారత్నమిచ్చును.)

హను—(చూడారత్నమును గైకొని) మహాభాగ్యము. తల్లీ నాకు సెలవొసంగుము

సీత—అన్నా! నీవేగెదవా? అక్కటా నిన్నుజూచియింతతడవు కొంతయానందమునఁ బడసితిని.

హ—అమ్మా! శీఘ్రకాలమున రామలక్ష్మణులం దీసుకొని వచ్చెదను

సీత—అన్నా! నాశ్రమల నంతమొందించు భారము నీయదే అయినపోయి శీఘ్రముగ రమ్ము.

హ—మహాభాగ్యము. ఇందుకొన్నిఫలంబులందిని యాకలిదీర్చుకొనిపోయెదను.

సీత—ఇది రాక్షసరక్షితము.

హ—నాకు భయములేదు.

సీత—అయిన రాక్షసులు మేల్కొనకుండ కొంచెము తీసుకొనుము.

హ—మహాభాగ్యము అవరముచాలును (తనలో, ఇప్పుడీయశోకవనమును ధ్వంసమొనర్చినచో వనపాలకులు రావణునితో చెప్పుదురు; రావణుడు నన్నుదండింపవచ్చును. పిదప కార్యమాలోచించెదను. (ప్ర)తల్లీ సెలవొసంగుము

సీత—అన్నా! పోయెదవా?

హ—పోవకతీరునా?

సీత—మంచిది రాముని శీఘ్రముగ దోడ్కొనిరమ్ము.

హ—తల్లీ! యాజ్ఞ శిరమునధరించెదను.

నిష్క్రమించును

(తెరదిగును)



లంకాదహనము.

పంచమాంకము

ప్రథమరంగము - అశోకవనమునందొక భాగము.

(ప్రవేశము — తోటకాపరివారలను పట్టికొట్టుచు చెట్లు విరుచుచు హనుమంతుఁడు)

1 కా — మా రావణునితో చెప్పి నీపొగరడగింపించెదము. తొందరపడకుము

హను — మీ రావణుని రమ్మను. పొమ్ము.

2 కా — ఇంతకుముందు నేకులు వెళ్లినారు.

హను — నిజమే ఆ నేకులు వెళ్లినారు యమపురమునకు.

3 కా — నీకు కండకావర మెక్కువగానున్నది.

హ — ఏమిరా నీపొగరు? (అని అదరింపుచున్నను.)

(ప్రవేశము - సేనాధిపతియై అక్షయుఁడు)

కా — ఇదుగో కోతిగాడు ఇక్కడనున్నాఁడు

హ — (తనలో) ఈతఁడెవ్వఁడో రాక్షసులలోని వాఁడుగానున్నాఁడు. చూచెదగాక వీని తరము.

అక్ష — ఓరీ! నీకంతకండకావరమా? మాపురమునకెక్కడో వచ్చి వనంబు చెరచితివి. నీకు చేటుకాలము మూడినది. రమ్ము నీపొగరడంచెదను.

12 అనుబంధము.

హ — ఏల యీ శంబులు? నీతో గూడ నీవారల్లరి ప్రాణములం బాయఁజేయ వచ్చినవాఁడను. హనుమంతుఁడను. నీ వెవ్వఁడవు?

అక్ష — ఓరి వదరపోతా! నేను రావణునికి ప్రియతనయుఁడను అక్షయుఁడను.

హను — ఏమిరా! అక్షయుఁడవా? చూడుము నిన్ను క్షయింపఁజేసెదను.

అక్ష — ఏమిరా తుచ్ఛుఁడా! నోటికొలది ప్రేలుచుంటివి? నీకు వచ్చు చేటు తెలియంగకున్నావు. ఇదిగో యీ బాణముచే నీవంత మొందితివి (అని బాణము

చేయును.

హ—(కొంతవడి యుద్ధము చేసి) యీమాత్రమునకే నీవంత నొంటితివి. (అనిరుద్ధుని) (అక్షయుడు పడిపోవును.)

కా—అయ్యో అయ్యో అక్షయకుమారుఁడంతరించెను. ఈవార్త రావణునకెరిఁగించుదము రండు, యీకోతి గాని బ్రతుకనీయరాదు.

హ—(తనలో) ఈతఁడు నాచేతఁజిక్కినను మహాపరాక్రముఁడు.

ఉ॥ ఏనిభుజావిజృంభణము లేనిసమున్నత శౌర్యసంపదల్
ఏనిశరాసనైపుణము లేనిమహోన్నత జన్యకర్మముల్
దానవ సిద్ధసాధ్యసుర దైత్యమహోరగులందు నెందునుం
గానముచూచినంతబల ఘస్మరుఁడైన మతింపవల్వదే॥

(ప్రవేశము—ఇంద్రజిత్తు.)

ఇంద్ర—

గీ॥ కోతిగా నిన్ను నీ చిన్న కోలచేత
ముక్కముక్కలు గావించి మునుముకొంద
వచ్చినాఁడింద్రజిత్తుండు వాంఛమీఱ
యింకసైపక యెంచుమ యీయలమిత్ర

హను—ఔరా రాక్షసాధమా! నీవలెనె నీతమ్ముఁడుగూడ పదరియ తె మొందెను. వానిగతియె నీకును కలుగును తెప్పక. అనిరుద్ధుతో నీవంత మొందుదువు. (అనిరుద్ధుని.

ఇంద్ర—ఓ మర్కటాధమా! నిన్నిదే బ్రహ్మాస్త్రబద్ధునిగా జేయుచున్నాను. (అని బ్రహ్మాస్త్రమును ప్రయోగించును.)

హ—(తనలో) అన్నా! చిక్కితిని. బ్రహ్మాస్త్రంబున స్వల్పకాలము బద్ధుఁడనై యుండకతప్పదు. పిదప నామహిమను వెల్లడించెదను.

ఇంద్ర—అయినదా నీగర్వాపహారము. రమ్ము. ఇంక నిన్ను వీధులలో విలాసార్థముగ ద్రిప్పించెదను.

హ—(తనలో) నేను విలాసముగనే దిరిగెదను.

(ఇరువురును నిష్క్రమింతురు)

తెర దిగును.

ద్వితీయరంగము - రావణునిసభ.

(ప్రవేశము — రావణుఁడు, విభీషణుడు, ప్రహస్తుఁడు, ఇంద్రజిత్తు, బద్ధుడగు హనుమంతుఁడు)

రావ — ప్రహస్తా! విభీషణా!

ఉ॥ ఎవ్వఁడు వీఁడు! మత్పురికి నెవ్వఁడు పంపగ వచ్చి లంకతో
నివ్విధిఁ జొచ్చె, నా దువనమేటికి భగ్నమొనర్చె, దైత్యులం
గ్రొవ్వున నేలఁ జంపె, నరకుంగొనకేల రణంబు సేసె, ని
వ్విధమంతయుం దెలియునట్లనఁగుండు సమస్తమేర్పడన్॥

ప్రహ — ఓ వనచరుండా! నీవెవ్వఁడవు? ఏటికి వచ్చితివి? నిన్నెవ్వఁడిటకంపెను? ఎవ్వరికిని జొరశక్యముగాని యీపురం బెట్లు సొచ్చితివి? కలతెరంగెల్ల చెప్పుము.

హ — (రావణునితో) ఓ దనుజేంద్రా! ఇంద్రసమానసమగ్రభోగచతురుఁడవగు నిన్నుఁ గనుగొనవచ్చినాఁడను, నిన్నుఁ జూచుటకై నీవనము భగ్నమొనర్చితిని. రక్షోవీరులు నన్ను మార్కొన ప్రాణరక్షణకై వారితో యుద్ధమొనర్చితిని నన్నెవ్వరు నస్త్రబద్ధునిగా జేయజాలరు. ఇది బ్రహ్మదేవుఁడు నాకొసగినవరము. నిన్నుగని నా తెఱంగు నీకెఱిగించుటకై యిట్లస్త్రబద్ధుఁడనైతిని. ఇప్పుడమ్మహానీయాస్త్రబంధనవిముక్తుఁడనై యున్నవాఁడను నా తెఱంగెఱింగించెద నాలకింపుము.

ఉ॥ భూవరమౌళిరత్నరుచి భూషితపాదసరోజుఁడైన రా
మావనినేత కేను దనుజాధిప! నమ్మినబంటనర్థి నెం
తేవడి రాజ్యకార్యములు దీర్పఁగ నీకడకేగుదెంచితిన్
నావచనంబు నిక్కము వినందగు నీకు నిశాచరోత్తమా!

బ్రహ్మవంశసముత్పన్నుఁడవు. తపంబునను దేజంబునను బెద్దవు. భవాదృశులు కులనాశకరంబును, ధర్మవిరుద్ధంబునగు దుష్కర్మము నొనరింపదగదు. వీరవీరేణ్యుఁడగు రాఘవునకగ్గొనర్చి దేవ దేవారులతో నెవ్వరు ప్రాణములతో నుండజాలరు. నా పలుకు నిక్కము. పరమసాధ్వియగు జానకీదేవిని శ్రీరామచరణారవిందములకడఁ జేర్చి నీపురమును దారాసుతులను గాచికొనుము.

రావ — ఛీ మర్కటాధమా! ఒక్క మనుష్యమాత్రుని నాకడ బెద్దఁ జేసి వదరుచున్నావు. నీనాలుక ముక్కముక్కలు జేసెదను.

14 అనుబంధము

హ — రావణా! మున్ను తపోబలంబున బరమేష్ఠి మెప్పించి సురాసురయక్ష కిన్నరాదులచేఁ జావులేకుండ వరంబుఁ గొంటినని గర్వంబున నుంటివేని రామునిమా

వమాత్రునిఁగా దలంపకుము. నిన్ను వధించుటకై దశరథసుతుఁడై పుడమి నవతరించిన శ్రీవిష్ణుమూర్తిఁ. అతఁడు జనస్థానరక్కసులద్రుంచుటే యెఱుంగవా! ఆ శ్రీరాముఁడు సర్వవనాటసన్నిధిని నిన్ను గూల్చెదనని ప్రతినపట్టియున్నవాఁడు.

ఉ॥ కేవలమర్త్యకాంతయని క్రొత్తిమురూపముతోడ వచ్చియే
దేవిని మ్రుచ్చిలించి గొనితెచ్చితి వామెధరిత్రిఁ గన్య ర
క్షోవర! నిన్నుఁ గులము గూల్పఁగఁ బుట్టిన కాళిదేవిగా
భావమునం దెఱుంగు మనపాయ సుఖస్థితినుండ లేవిఁకన్॥

మరియు సీతానిగ్రహరూపంబగు కాలపాశంబున గట్టువడితివి. మహానుభావుండగు రాముండు కోపారుణితనేత్రంబుల నీక్షించిన నీలంక దగ్ధసాలాట్టప్రతోళిక యైపోవును. పతివ్రతాశిరోమణియైన వైదేహి శోకానలంబున నీపురంబిప్పుడె భస్మంబుకాఁగలదు

రావ—(కోపమున లేచి) ఛీ మూర్ఖుఁడా!

గీ॥ కండకావరమున గన్నుగానకుంట
పేదమానవు నాపైకి బెద్దఁజేసి
కూయుసీ వాల్క ముక్కలు గోతుసూర్తు
తుచ్ఛదా మర్కటాధమ దోసకారి॥

హ—నీవు కాదు. నిన్ను బుట్టించినవానికైనను శక్యము కాదు.

రావ—నిన్నొకనొకనిఁ గసమైనను హననీయము ఇదే నీశిరము నీచమాత్రుని యుద్ధముచే ఖండింతును. (లేవగా)

విభీ—(విభీషణుఁడడ్డువచ్చి) రాక్షసేశ్వరా! నీవు ధర్మజ్ఞుండవు. రాజనీతిజ్ఞుండవు భవాదృశులు పండితుండిట్లు రోషంబునకులోని దూతయగువానిఁ జంపనుంకించుట తగదు. రోషంబుడుపుము.

ఉ॥ అరయ బరాపరజ్ఞులని యార్యులు నన్నుతిసేయ ధాత్రిలో
బరగెడునట్టి సాధునరపాలురు దూతలఁజంప రెంతయున్
సరసత నామవాక్యము ప్రసన్నమతింగొని నీ మనంబులో
దట్టెసిన రోసమున్విడిచి తాల్మి వహింపుము రాక్షసేశ్వరా॥

రావ—తమ్ముఁడా! నీవు పల్కినవిధము కడుంగదు సమంజసము కాని వీనిన మానింపక నామనంబు శాంతిబొందదు గావున నేదేని యొకమార్గము నాలోచింపుము.

విభీ—అన్నా! దానకేంటి!

చ॥ వనచరజాతికిన్నిఁగుల వాలము భూషణమట్లు గావునన్
ఘనుఁడగు వీనితోఁక పెన గాల్పుఁడమంతట దగ్ధవాలుఁడై
తననుదిలజ్జయున్ బొసఁగ దైన్యమునొందుచునున్న వీనిఁగ
న్గొని మదిసంతసించెదరు కూరిమితో మనవారలందఱున్॥

రావ — మేలుమేలు నీవుపలికినపలుకులుకడుంగడు శ్లాఘాపాత్రములు (ప్రహస్తునిగని) మంత్రిప్రహస్తా! వీనితోఁకకగ్నిం బెట్టి విడువుఁడు. అలశింపకుఁడు.

హ — రాముఁడే సహాయుడు

ప్రహ — ఎవఁడురా అక్కడపరిచారకులు.

పరి — దేవరయాజ్ఞ.

ప్రహ — వీనితోఁక నగ్నిముట్టించి విడువుడు.

పరి — రాజాజ్ఞ. (హనుమంతుని గొనిపోవుదురు)

తెరదిగును.

తృతీయరంగము- లంకాపురమున రాజవీధి.

(ప్రవేశము తోకకు నిప్పుముట్టింపఁబడిన హనుమంతుఁడు, కేకలు వెట్టుచు రాక్షసులు.)

హ — అక్కటా! ఈయగ్నిజ్వాలల తీక్ష్ణతభరింపజాలకున్నాను. హారాహా! హా జానకీ! (ఆశ్చర్యముగ) అఁ! ఇమిది? ఇంతకుమున్ను దేహమును దగ్ధముచేయుచున్న యగ్నిహోత్రజ్వాలలు చల్లపడి మహానందమొసగుచున్నవి తెలిసె తెలిసె. మాతల్లి జానకీదేవి ప్రభావము. శ్రీరామచంద్రునకు జయముగాక (అని లంకపైకెగిరి కాల్చును.) (రాక్షసులేడ్చుచుందురు.)

లంకాదహనము, పంచమాంకము సంపూర్ణము.

తెరదిగును.



లంకాదహనము.



పాటలు.



1 అనుబంధము.

ఈదుఃఖమెటులబాయువాడ నక్కటకటా! దైవమా బ్రోవరా॥

నాప్రాణమైన-జానకియెటు-లిడుములు- బడుచున్నదో
ఎంతకష్టమొందుచుండె-శోకదకటా- నన్నుబాసి॥ఈ॥

దుస్తరమైన యీయవస్థ- నెన్నడు బాయువాడ
ఈశరతాపం- బెంతయు నన్ను-బాధించుచుండె

అకటా- నేనెట్లులను- తాళగ- లనాజానకిని
బాసియింక-యీలోకము-నందు దైవమా॥ఈ॥

2 అనుబంధము.

చింతింపకుమా- సోదర - యీగతిని -
మేరుగాసము ధీరుడవే విఖ్యాతస్వరూపుడవే॥చి॥

అనతికాలములోనె జానకి- నరయుగలము- మదవున
మీరా-మెగలసి మోదంబును- పొందగలవు శ్రీరామ॥చి॥

ఆపదసమయములందున- నుండవలయు ధైర్యమ్మును
అదియెకదా- ధీరలక్షణ- మందురు పండితు లెప్పుడు॥చి॥

3 అనుబంధము.

మహోన్మత్తతచేల నీవు-మమ్ములను మరచినావు
నిమదమును రాముడడచు- నిశ్చయమిది నమ్ముమా॥మ॥

రామునిబాణముతీవ్రత- పరిభాషము-శక్తియు నెరుగవు
ఇంత కండకావరమా- ఇంతామోహములిగునా॥మ॥

రాముడిచ్చిన కపిరాజ్యము- రమణీసంగమమునమరచితె
రామునకే యపరాధము- కావరమున దలచినావ॥మ॥

4 అనుబంధము.

సవిలసాధనా! న్యాయమార్గ-గామికెపుడు-
సుఖములె చేకూరుచుండు||౧||

మిత్రద్రోహి-సకలదుఃఖ-భాజనమగు-
నిందా భాజకుడగు||౨||

మేలుమరచువానికెపుడు- మేలు లేదు మరియు నరకమందు-
నుండి పడు దుర్గుణము||౩||

5 అనుబంధము.

ఈ కార్యము- సాధింపగ- మారుతియే-దక్షుండగు
తక్కొరుల కసాధ్యమనుచు దలచుచుండు మదిలోపల||ఈ||

కార్యసాధన-మార్గమును దా-కరువడి గురుతింపగలడు
శత్రువరుల-నెల్ల-దోలి-సాధింపగ-లాడునెక్క||ఈ||

ఇతనికితడె-సాటిగాని-ఎందరోగులు-సాటిగారు
భీమబలుడు-ధీరగుణుడు-విజ్ఞుండు||ఈ||

6 అనుబంధము.

నాటా ఫీలిల నేల- ఈమార్గమును
సద్గోళ్ల ఘనులు-యోజన పలుపక||నా||

అనేకములను గలచెదపడి- పొర్కటముగ కుల శైలము
లస్త్రప్రదఘాతంబున- నదుగుల ద్రెంచెదను||నా||

వేగను బంగించెదపడి- సీతజూపుమనిగోరద
కాకయున్న జనమెల్ల కల్లోలము గావించెద||నా||

7 అనుబంధము.

దాకైదన-ద్రోగాసిని- ధారాగలు మెచ్చగోనగ
లంకజొచ్చి రాక్షసులను- రూపులవడి బెట్టెద||దా||

కోటలు-తోటలు-పేటలు- గోపురములు-హర్మ్యంబులు
నర్మాగారంబులు-సేనుశాలలకు- వడి వెదకెద||దా||

రావణునంతఃపురమును- రాజాంగనలుండు చోట్లు
వేయిటికి నెల్లెయెడల- వేగమె వెదకివత్తు॥దా॥

8 అనుబంధము.

ధన్యుడను నే-ధరణిలో- నిజమైనరామ- సేవకుడనైతి గాన॥ధ॥

ఆకాసమునంటుజాలు నత్యున్నతమైనరత్న
సౌధంబులు-కోటలును-పేటలును హర్మ్యములును॥ధ॥

ఈపురపాలకుడగు రావణు-డింతసంపద గలిగియుండి
ఏటికిటుల తుచ్ఛకార్యమును జేసెనో-కటకటా॥ద॥

9 అనుబంధము.

రా— ఓసీ-యబలా-యిటులా- పలుకదగదు నాతో
నామహిమ తెలియ-గనజాలక- నాబలంబు నెరుగలేక॥ఓ॥

లం— ఓరోరి-వానరాధమా- వదరదవేల-యీలీలా
లంకిణి పేరుగు-విని నమాత్రమున- బింకము వీడరె దేవతలైన॥ఓ॥

హ— ఇంతపొగరుగల- దానవా-
యిప్పుడె గూల్చెద- ధారుణి-నిను వేగ॥ఓ॥

హం— కంపకొ్రవ్వు చే-కన్ను గానకను-
కాగకూతలను కూయుచునుంటివి॥ఓ॥

10 అనుబంధము.

ఏ ప్రపాశ్రయము- నే నెంతనీ చూచెద నే
లోకమాతయగు సీతాదేవిని గానజాలనుంటి॥ని॥

స్వర్ణసౌధములు నెల్లనరసితిని-వనముల-
మందిరములందునరసితి సీత॥ఎ॥

రామభద్రనీ- కరుణ నా-పయిని- రానీయగదే
కరుణా భరణా; సురనుతచరణా॥ఎ॥

11 అనుబంధము

కటకటా......ఇంత నే ....జీవముల .....
భరియింపగ .....జాలగా ....నేటా॥

ఇట్టిఘోర-దుర్దశ-యింకెవరికైన- గలుగ
కుండు. గాక- జగతి-కరుణావనా! సర్వేశ్వరా||క||
హారఘూర్త్మమా! హాకరుణాలవాల
హాకౌసల్యాతనూజా! హాపుణ్యాత్ర||

12 అనుబంధము.

వదరకుమా! తరతమభావము-మదిలోనె
రుగక మదమున- నీవిటులోరోరి||వ||
నీప్రాణములు- నాముష్టిఘాతమున-అంత
రించునని- ఆత్మనెరుంగవు||వ||
ఆహవంబులో- నతిరయము
నే-నఖిలలోకముల- నడచెదనమ్మా||వ||
అను—నాలు- నోరు-మూయు-మింక-
వానరాధమా- పలువా-కులువా- గనవా- నన్ను||చా||

13 అనుబంధము.

నామహిమను- నీవెరుంగక-నామ్రోలను-కెచ్చి పెంగి
మాటలాడుచుంటివోరి||నా||
ముసుతపమున- పరమేష్ఠిని- మెప్పించి
వరంబులొంది- జగదేకపరాక్రమమున నెగలుచుంటిగా. యుద్ధమున||నా
గండుమీరి- యెవ్వడేని భండనమున-నను మార్కొన
చండాంశుతనయుపురని- జేరక-బ్రతుకగలాడె||నా||

14 అనుబంధము.

మర్కటాధమా! కన్నుకానకను- కండక్రొవ్వి వ్వా
ప్రేలెదవా? ఇటువదరెదవా! పో పో పో||మ||
కానిమాటలను కడువడిబలికిన- కలుషంబగునీ-నా
ల్కను నేనే- చీరకలుగ నోనరించెద నిప్పుడే||మ||
రాముడు-గీముడు-భీముడు-సోముడరయుము
ననిన నిన్నుగాచెదరా- నినుబ్రోచెదరా—మదివోచద్కరా- ఛీ ఛీ ఛీ||మ||

వేశ్యామధురము. (వచనము)



దీనికిదిమేసాటి. దీనికప్పుడే కొన్నిపిల్లలుగూడపుట్టినవి. గాన
దీనిప్రాశస్త్యమునుగూర్చి మేము వేరేవ్రాయబనిలేదు. వేశ్యలమా
యోపాయములు, విటులమోహావేశము వేశ్యమాతల అడ్డంకులు
విటులుకడకుపడు పరితాపము చదువుకొలది మొదటనుండి తుదవరకు
కడుపుచెక్కలగునట్లు నవ్వుకలుగునుమంచినీతిబోధకమగునాటకము.

పరశురామగర్వభంగము.

క్రొత్తనాటకము. ఇట్టిదిదివరకెవ్వరును రచించియుండలేదు.
పరశురామునిపితృభక్తి, కార్యదీక్ష. ప్రతిజ్ఞానిర్వాహణము కడుసమ
ర్థతతో వ్రాయబడినవి. రసవంతములగు పద్యములుగలవు. ప్ర
ర్శనాయోగ్యముగనున్నది.

వెల రూ 0-10-0లు

హనుమద్రామసంగ్రామము.

చక్కనినాటకము, పాటలుగలవు.

శ్రీరామమూర్తికిని, హనుమంతునకును జరిగినయుద్ధచరిత్ర
నారదుని కలహప్రియత్వము. ఆంజనేయుని అభయప్రదానము
శ్రీరామునిగురువునాజ్ఞాపరిపాలనము, చదివితీరవలెను.
ప్రదర్శనమునకు మిక్కిలి యుపయోగముగనున్నది.

వెల రూ 0-1

ప్రకటన.

మావద్ద వెలకుదొరకు గ్రంథములు.

—పదములు—

పాదుకాపట్టాభిషేకము	0-4-0
సుగ్రీవవిజయము	0-4-0
సుందరకాండము	0-4-0
అంగదరాయబారము	0-4-0
పాతాళహోమము	0-4-0
[illegible]	0-4-0
వైకుంఠమాహాత్మ్యము	0-4-0
శతకంఠరామాయణము	0-4-0
సారంగధరచరిత్ర	0-4-0
సావిత్రీచరిత్ర	0-4-0
ధ్రువచరిత్ర	0-4-0
[illegible]చరిత్ర	0-4-0
[illegible]రామాయణము	1-0-0
[illegible]	1-4-0
[illegible]	0-3-0
[illegible]చరిత్ర	0-3-0
[illegible]లీలలు	0-4-0
[illegible]	0-3-0
హరిశ్చంద్ర	0-4-0
రామరావణయుద్ధము	0-4-[illegible]

—డ్రామాలు—

[illegible]	0-12-0
[illegible]సంగ్రామము	0-12-0
[illegible]	0-8-0
ప్రమీలార్జునీయము	0-8-0
[illegible] 1వ భాగము	1-0-0
సంగీతసావిత్రి	0-12-0
సంగీతప్రహ్లాద	0-12-0
సంగీతకృష్ణలీల	0-12-0
పేష్వానారాయణరావువధ	0-8-0
బుద్ధనాటకము	0-8-0
సంపూర్ణరామాయణము	1-0-0
లంకాదహనము	0-8-0
సత్యహరిశ్చంద్రీయము	0-12-0
పాదుకాపట్టాభిషేకము	0-12-0
జయంతజయపాలము	0-12-0
పల్నాటి[illegible]లు	0-8-0
చింతామణి	1-4-0
[illegible]	1-4-0
[illegible]	1-[illegible]-0
[illegible]	[illegible]-4-0

[illegible] నరసింహంగారి సారంగధర నాటకము	0-12-0
[illegible]రామాయణం, గ్లేజు పేపరు.	0-10-0

బయటివారు వెంటనే మాకు వ్రాయుడు.—

ఆర్. సంజీవిరావు అండ్ సన్స్

ప్రింటర్సు అండ్ బుక్కుసెల్లర్సు,

విజయనగరము.

14709